

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 28 | జూన్ | 2025 | పేజీలు : 19


# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



కాటారం, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతామని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మండలంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మిగతా 2లో..



# ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలను కొనసాగిస్తాం

మంగపేట, జూన్ 27, సూర్యమేజర్ న్యూస్...

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పేదల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా కొనసాగి స్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం మంగపేట మండలంలోని బ్రాహ్మణ పల్లి మిగతా 2లో..

- వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- రహదారులు మెరుగుతో రాకపోకలలో సౌలభ్యం
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పలు రోడ్ల పనుల శంకుస్థాపన, ఉచిత వైద్య శిబిరం సందర్శనలో
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



2 లో

## దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుంది

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నేడు వెలిశాలలో మావోయిస్టు అగ్ర నేత

## గణేష్ సంస్మరణ సభ



2 లో

- రవన్న సంస్మరణ సభను విజయవంతం చేయండి
- సోదరుడు గాజర్ల అశోక్ ఐతు
- భారీ ఏర్పాట్లు చేస్తున్న కుటుంబసభ్యులు

# ప్రజల గుండెల్లో పీవీ

- కళ తప్పిన వంగర గ్రామం
- నేడు పీవీ 104వ జయంతి
- చివరి దశకు చేరుకున్న పీవీ విజ్ఞాన కేంద్రం పనులు

7 లో



## ఆర్గనైజ్డ్ క్రైమ్స్ పై దృష్టి పెట్టండి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



5 లో

## రైతులకు యూరియా కష్టాలు




2 లో



## కపాలిని అవతారంలో శ్రీ భద్రకాళి అమ్మవారు

- రెండవ రోజుకు చేరుకున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలు

3 లో

- అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని, తెలుగు చిత్ర నటులు నాగబాబు సతీమణి పద్మజ



## ప్రైవేటు కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



మొదటి పేజీ తరువాయి..

ప్రారంభించారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల కు సిఎస్ఆర్ నిధుల ద్వారా విద్యార్థుల కోసం 600 డ్యూయల్ డిస్క్ బెంచ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదును పెంచేందుకే ప్రభుత్వం బడిబాట కార్యక్రమం చేపట్టింది అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతు లను విద్యార్థులు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు హాజరు శాతాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంపొందించేందుకు మొట్టమొదటిసారిగా కాటారం మండలం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను, ఉపాధ్యాయులను దసరా, సంక్రాంతి సెలవులలో హైదరాబాద్ ఢిల్లీ లాంటి నగరాలకు తీసుకు వెళ్లే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడాలని చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. విద్యాశాఖ అధికారులు ప్రతి పాఠశాలను సందర్శించాలని ఆదేశించారు. పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు, అవసరాల గురించి తెలుసుకొని నివేదికలు అందించాలని అన్నారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాల అధ్యాపకులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా పనులు చేపడతామని హామీ ఇచ్చారు. హైస్కూలలో డ్యూయల్ డిస్క్ బెంచీలు అందించడానికి విద్యాశాఖ అధికారులు నివేదికలు ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డి ఈ ఓ రాజేందర్, ఎంఈఓ శ్రీదేవి, ఎమ్మార్వో నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు యూరియా కష్టాలు

నడి కూడ జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లాలోని నడికుడ మండల పరిధిలోని రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాకముందే యూరియా కష్టాలు ప్రారంభం అయ్యాయి. మండలంలో ప్రతి గ్రామంలో రెండు నుండి మూడు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఉన్నప్పటికీ ఆ దుకాణాల్లో రైతులకు యూరియా అందుబాటులో ఉండడం లేదు. అందులో కొన్ని దుకాణాలు మాత్రమే రైతులకు యూరియా అమ్మకాలు సాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ,మంత్రులు మొదలుకొని జిల్లా రాష్ట్ర మండల స్థాయి అధికారులు యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎలాంటి అపోహలకు గురి కావద్దని ఒకవైపు ప్రకటనలు ఇస్తుండగా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. కొందరు వ్యాపారస్తులు 270 రూపాయలకు అమ్మవలసిన యూరియా బస్తాలు 320 వరకు అమ్మకాలు సాగిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మరికొందరు వ్యాపారస్తులు మాత్రం యూరియా బస్తాలకు కాంప్లెక్స్ ఇతర గుళికలు లింకు పెట్టి అమ్మకాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. గత కొద్దిరోజుల నుండి విస్తారంగా వర్షాలు పడడంతో రైతులకు పత్తి పంటలను కాపాడుకునేందుకు యూరియా అవసరం ఉంటుంది. గ్రామాలలో లభించకపోవడం తో మండలంలోని కొందరు వ్యాపారస్తులు మాత్రమే తమ దుకాణాల్లో అమ్మకాలు సాగిస్తున్నట్లు సమాచారం. రైతులు కొందరు పరకాల వ్యవసాయ మార్కెట్లో లో ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేసిన యూరియా కొనుగోలు కేంద్రాలకు ఆధార్ కార్డుకు మూడు బస్తాలు అందిస్తున్నారనే సమాచారంతో పనులు మానుకొని ఆధార్ కార్డుతో వరుస క్రమంలో నిలబడి యూరియా బస్తాలను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాలలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఎరువుల పంపిణీ చేపట్టాలని రైతులు రైతు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎన్ని ఇబ్బందులు ఎదురైనా

# సంక్షేమ పథకాలను కొనసాగిస్తాం

మొదటి పేజీ తరువాయి..


అభినేపల్లి మల్లారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణ పనులను, ఎకె మల్లా రామ్ గ్రామంలోని అంతర్గత రహదారుల నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా దనసరి అనసూయ సీతక్క హాజరై మహబూబాబాద్ పార్ల మెంట్ సభ్యులు బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి షబరిష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ రహదారుల పనులు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు రాకపోకలలో సౌలభ్యత కలుగుతుందని, ములుగు జిల్లాలో అభివృద్ధి మరింత వేగంగా జరగనుందన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా మౌలిక వసతులు కల్పించేం దుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఏకే మల్లారం అంటే నాకెంతో అభిమానం అని, జిల్లాలో మొహమ్మద్ గౌస్ పల్లి నుండి మొదలు పెడితే ఏకే మల్లారం వరకు అభివృద్ధి పనులు ప్రారంభిస్తూనే ఉన్నామని, పి హెచ్ సి సబ్ సెంటర్ ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ గ్రామాలలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రభావితం ఉన్నందున వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని వారికి సంబంధించిన మందులను ఎక్కువ శాతం అందుబాటులో ప్రైమరీ హాస్పటల్లో ఉంచుకో వాలని వైద్య అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించుటలో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్య శాఖను సూచించారు. గత వర్షాకాలంలో భారీ వర్షాల వలన ఈ గ్రామం చుట్టూ రహదారులు రాకపోకలు నిలిచిపోవడం పడవల సహాయంతో నిత్యవసర సరుకులను స్వచ్ఛంద సంస్థల ద్వారా అందించా





మని, ఇండ్లు లేనివారికి మొదటి విడతలో కొన్ని ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడతలో అర్హులను గుర్తించి ఇండ్లను అందిస్తామన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్నా కూడా రాష్ట్రంలో నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలన్నీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా అందిస్తామని, ఏ ఒక్కరు కూడా నిరుత్సాహపడ కూడదని ఇప్పటివరకు మొదటి విడత ఇండ్ల మంజూరు జరిగిందని, రెండో విడత లో మిగిలిన నిరుపేదలకు మంజూరు చేయబడతాయని అన్నారు. గతంలో వాజేడు వెంకటాపురం మండలాలలో మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేసి రైతులు నష్టపోయారని, రైతులు ఈసారి ఎవరి దగ్గర విత్తనాలు కొనుగోలు చేస్తే వారి నుండి రసీదు తీసుకోవాలని, విత్తనాలను ఎవరైనా రసీదు లేకుండా విక్రయించినట్లయితే వారి వివరాలు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారికి తెలుపాలని సూచించారు. అనంతరం వికాస్ అగ్రిపౌండేషన్ డైరెక్టర్ నాశిరెడ్డి సాంబశివ రెడ్డి 500 మంది గిరిజన రైతులకు ఉచితంగా బిపిటి5204 , ఎంటియు 1010 విత్తనాల పంపిణీ నిర్వహించగా సీతక్క హాజరై రైతులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ , ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ క్రాంతి కుమార్, జిల్లా కీటకజనిత నియంత్రణాధికారి డాక్టర్ చంద్రకాంత్, ఏటూరునాగారం సిఐ శ్రీనివాస్, మంగపేట ఎస్ ఐ టివిఆర్ సూరి, సెకెండ్ ఎస్ ఐ సురేష్, ట్రైనీ ఎస్ ఐ శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెలిశాలలో మావోయిస్టు అగ్ర నేత గణేష్ సంస్మరణ సభ



టేకుమట్ల జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య : నేడు వెలిశాల గ్రామంలో జరిగే అణగారిన వర్గాల ప్రజల కోసం భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థను ఎదిరిస్తూ అడవి బాట పట్టిన పేద ప్రజల అభిమాని మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యులు, ఏఓబి కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ అలియాస్ ఉదయ్ సంస్మరణ సభకు మాజీ మావోయిస్టులు, సానుభూతిపరులు, విప్లవ కవులు, కళాకారులు, మేధావులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కామ్రేడ్ రవన్న సంస్మరణ సభను విజయవంతం చేయాలని మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ సోదరుడు మాజీ మావోయిస్టు గాజర్ల అశోక్( ఐతు) యావత్ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాల పల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో ఈ నెల 28న ( నేడు) శనివారం గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ సంస్మరణ సభను ఘ నంగా నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఏపీలోని అల్లూరి జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఈ నెల 18న తెల్ల వారుజామున జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యు లు, ఏవోబి కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలి యాస్ ఉదయ్ తోపాటు మరో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే.. అయితే ఆంత్యక్రియలకు తెలంగాణతోపాటు ఆంధ్రప్ర దేశ్, ఛత్తీస్గడ్, ఒడిశా రాష్ట్రాల నుండి కూడా అభిమానులు, సానుభూతిపరులు, మాజీ మావోయిస్టులు ఊహించని విధంగా భారీగా తరలివ చ్చా రు.తాడిత, పీడిత, బడుగు, . స్వలాభం కోసం ఎలాంటివి ఆశించకుండా, కేవలం ప్రజల కోసమే తన జీవితాన్ని అంకి తం చేయడం పట్ల ఆయనకు వివిధ రాష్ట్రాల్లో సానుభూతి పరులు, మాజీ మావోయి స్టులు, అభిమా నులు పెరిగి పోయారు ఆరోజు నుండి నిత్యం వివిధ పట్టణాల నుండి అభి మానులు, సానుభూ తిప రులు, రాజకీయ పార్టీల నా యకులు ఎప్పటికప్పుడు వెలి శాల గ్రామానికి వచ్చి మృతు డు గాజర్ల రవి సోద రులైన గాజర్ల సమ్మయ్య, మా జీ మావోయిస్టు నేత, టీపిసిసి రాష్ట్ర అధికార ప్ర తినిధి గాజర్ల అశోక్ (ఐతు) లను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేసి వెళ్తున్నారు. నేడు వెలిశాలలో 28న నిర్వహించే దశదినకర్మ, సంస్మరణ సభకు భారీగా తర లివచ్చే అవకా శాలు ఉన్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. సంస్మరణ సభకు వచ్చే అభి మానులకు, సాను భూతిపరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉం డేందుకు గాను కుటుంబ సభ్యులు అందుబా టులో ఉన్న అభిమానులు అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయ డంలో నిమగ్నమ య్యా రు. . ఆయన సంస్కరణ సభకు తరలివ చ్చేందుకు ఉ త్సాహం చూపుతున్నారు. గతంలో మావోయిస్టు పార్టీ నేతలు ఎవరు మృతి చెందిన ఈ ప్రాంతంలో దశదినకర్మ రోజున సంస్మరణ దినం నిర్వ హిస్తూ, విప్లవ గేయాలు ఆల పిస్తూ, పలు నినాదాలు చేసే వారు. పౌరహక్కుల నేతలు, బంధు మిత్రుల కమిటీ సభ్యు లు హాజరై మావో అమరుడి స్తూపాన్ని ఏర్పాటు చేసి ఆవి ష్కరించేవారు. ప్రస్తుతం వెలి శాలలో స్తూపం ఏర్పాటు చేసే అవకాశాలు కనిపించడం లేదు. సంస్మరణ సభను మా త్రం విజయవంతం చేయాలనే పనిలో అభిమా నులు, సాను భూ తిపరులు నిమగ్న మ య్యారు. సంస్మరణ సభకు పోలీసుల నుండి ఎలాంటి ఆ టంకాలు రాకూడదనే సదుద్దే శంతోనే స్తూపం ఏర్పా టు కార్యక్రమాలను విరమిం చుకున్నట్లు తెలుస్తోంది.

# కపాలిని అవతారంలో

# శ్రీ భద్రకాళి అమ్మవారు



## బాలల రక్షణ సంరక్షణ కోసం కృషి చేయాలి

**సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి**

**అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

**బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని ప్రభుత్వ మరియు పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను శుక్రవారం అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులతో కలిసి ఫాతిమానగర్ లోని డివైన్ మెర్సీ, హన్మకొండలోని ప్రభుత్వ బాలసదనం, స్పందన మానసిక దివ్యాంగుల కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. నిబంధనల మేరకు కనీస ప్రమాణాలు పాటించాలని, ముఖ్యంగా భవనాలకు సంబంధించిన సౌండ్నెస్, ఫిట్నెస్ సర్టిఫికెట్ లను సంబంధిత అధికారుల నుండి తీసుకోవాలని, అలా పాటించని సంస్థలకు నోటీస్ లు ఇచ్చి తగిన గడువులోగా పూర్తిచేయుటకు సంబంధిత కమిటీ, అధికారులు చర్యలు తీసుకొని, నివేదికలు సమర్పించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్ సర్టిఫికెట్, వాటర్ ప్యూరిఫికేశన్ సర్టిఫికెట్ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డార్మెటరీ, వాష్ రూమ్స్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు. రికార్డు లను, పిల్లలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. లైసెన్స్ కలిగి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొనే సంస్థలు తప్పకుండా కనీస ప్రమాణాలు పాటించాలని లేనిచో నిబంధనల మేరకు చర్యలుంటాయని అన్నారు. కార్యక్రమంలో చైల్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సభ్యుడు సందసాని రాజేంద్ర ప్రసాద్, ఇన్చార్జి డిసిపిఓ ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక తదితరులు పాల్గొన్నారు.





హనుమకొండ, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ మహానగరం లోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంబరీ నవరాత్ర మహోత్సవములు శుక్రవారం నాటికి రెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4-00లకు నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట దీక్షా హెూమం జరిపి చతుస్థానార్చన పూర్తిచేసిన అనంతరం తిథిమండల దేవతాయజనంలో భాగంగా అమ్మవారి షడ్భేరాలలో జ్ఞానశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి కపాలినీ మాతగాను క్రియాశక్తిని షోడశీ క్రమాన్ని అనుసరించి భగమాలినీ మాతగాను అలంకరించి పూజారాధనలు జరిపారు. కపాలినీ మాత సృష్టిని అసురీ శక్తుల విధ్వంసం నుండి కాపాడుతుంది. పైశాచిక శక్తులను సంహరించి అసురీ శక్తులపై దైవీ శక్తుల విజయ సంకేతంగా రాక్షసుల కపాలాలను మాలగా ధరిస్తుంది. భగమాలిని మాతను బ్రాహ్మీ శక్తి అని కూడా అంటారు. భగమాలినీ మాతను ఉపాసించడం వల్ల సత్సంతాన సౌభాగ్యాలు కలుగుతాయి. అంతేగాక విదియ తిథికి అధిదేవతయైన బ్రహ్మ ఉపాసన కూడా జరుపబడింది. బ్రహ్మ యజనం కూడా జరిగింది. శుక్రవారం కూడా కావడంతో భక్తులు వేలాదిగా అమ్మవారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చారు. వచ్చిన భక్తులకు ఉదయం, సాయంత్రం పూజానంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. అమ్మవారిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ఆలయ చైర్మన్ డాక్టర్ శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు, తానుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి



మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు, ఈ. ఓ శ్రీమతి శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం ఎమ్మెల్యే నాయిని కి మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.



# ఏడాది కావస్తున్న మరమ్మత్తులకు నోచుకోని చెరువు కట్టలు

**నేను ఎమ్మెల్యే గా ఉంటే24 గంటల్లో మరమ్మత్తులు చేసేవాడిని**

**మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

**స్థానిక ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి**

నెల్లికుదురు జూన్ 27 మేజర్ న్యూస్(సూర్య) : ఇచ్చిన హామీలు నెరవేర్చని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ అని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోతుశంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులుపరిపాటి వెంకట్ రెడ్డి అధ్యక్షతనఏర్పాటు చేసిన సమావేశంలోమాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూఎన్నికల సమయంలోనెరవేర్చలేని ఎన్నో హామీలనుప్రజలకు ఆశపెట్టిఅధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల ను మోసం చేస్తూ అధికారాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. అధిక వర్షాలతో తెగిపోయిన చెరువులు కుంటల కట్టలుఏడాది గడుస్తున్నప్పటికీ మరమ్మతులకునోచుకోకపోవడం రైతులపొట్ట కొట్టడం అవుతుందనిఅన్నారు. ఇదే ఎమ్మెల్యే పదవిలో నేను గాని ఉండుంటే24 గంటల్లోమరమ్మతులకుపూనుకునే వాడిని అన్నారు.వచ్చే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతీ కార్యకర్త ప్రతి నాయకుడుకష్టపడి పని చేయాలని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి దిశగా ఎవరు కష్టపడతారో వారికిసీటు కేటాయించాలనిఅన్నారు.ప్రజలకుకాంగ్రెస్ ప్రభుత్వం చేసేమోసపూరిత అన్యాయాలను ప్రజలకు వివరిస్తూబిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూపలు



అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపుకైనాయకులు కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలోపిఏసిఎస్ చైర్మన్ కాసంలక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి,గుండా వెంకన్న, బత్తిని అనిల్, బిఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శివెన్నాకుల శ్రీనివాస్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బొజ్జ్యానాయక్, బిఆర్ఎస్ పట్టణఅధ్యక్షులు గొట్టి ముక్కుల ఆది రెడ్డి,మండలనాయకులు వెంకటేశ్వర రెడ్డి,చిర్ర యాకాంతం ,వీరగాని మల్లేశం,మాజీసర్పంచ్ బిక్కునాయక్,పులి రామచంద్రు ,హెచ్ అశ్విన్,ఎడ్ల మహేష్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుంది

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మహాదేవపూర్ జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలీం కో సంస్థ ద్వారా అందిస్తున్న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, ఇతర ఉపకరణాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దివ్యాన్గులకు అవసరమైన ఉపకరణాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దివ్యాంగుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. మహదేవ్ పూర్ మండలంలో సుమారు 200 మంది దివ్యాంగులను గుర్తించడం జరిగిందని వారిలో మొదటి విడతలో 50 మంది దివ్యాంగులకు వివిధ రకాలైన బ్యాటరీ ట్రై సైకిళ్ళు, సాధారణ ట్రై సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చేతి కర్రలు, స్టాండ్ లు వారి వారి వైకల్యాన్ని



బట్టి అందిస్తున్నామన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ



ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అతి త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి ఒకొక్క హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు.అనంతరం మహదేవ్ పూర్ మండలానికి చెందిన 89 మంది లబ్ధిదారులకు సుమారు 90 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డా బి.ఆర్ అంబేద్కర్ చిల్డ్రన్ పార్క్ ను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లతో కలిసి



ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సీడీపిఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.



---

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రక్రియ

# వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 27,మేజర్ న్యూస్ (సూర్య): మునిసిపల్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీలోని వి.సి సమావేశ మందిరంలో స్థానిక సంస్థలు రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కే. వీర బ్రహ్మాచారి మునిసిపల్ కమిషనర్ల లతో కలిసి జిల్లాలోని మునిసిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ను వేగవంతం చేయాలని, పారదర్శకంగా లబ్ధిదారులను గుర్తించాలని, మునిసిపాలిటీ వారీగా సాంక్షన్ అయి అప్రూవల్ అయిన దరఖాస్తులను గ్రౌండింగ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, హౌసింగ్ డిఇ రాజయ్య, మహబూబాబాద్ తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

---

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి

### డాక్టర్లు అందుబాటులో ఉండాలి

### నిరంతరం పర్యవేక్షణ చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య: నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ పనితీరు కి సంబందించిన డెమో ని కలెక్టర్ పరిశీలించి వచ్చే వారం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఫిజియోథెరపీ విభాగం సేవల గురించి డాక్టర్ లను అడిగి తెలుసు కున్నారు. బ్లడ్ నిల్వకేంద్రం నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, అకస్మాత్తుగా రక్తం సరఫరా చేసేందుకు సరిపడా యూనిట్ లను సిద్ధం గా ఉంచుకోవాలన్నారు . వైద్యం కోసం వచ్చిన మహిళలతో కలెక్టర్ మాట్లాడగా ముక్కులో కండ పెరిగిందని, పరీక్షలు పూర్తి చేయడం జరిగిందని, ఆపరేషన్ చేయించుకోవడానికి వచ్చామని వారు కలెక్టర్ కి తెలిపారు కొడకండ్ల మండలం మొండ్రాయి





గ్రామానికి చెందిన మరొక పేషెంట్ దరావత్ మంజులను ఆసుపత్రి వైద్య సేవల గురించి కలెక్టర్ అడగగా పాము కరిచిందని, వెంటనే ఆసుపత్రికి రాగా సకాలంలో వైద్యం అందినట్లు తెలిపారు డయాలసిస్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించగా రఘునాథపల్లి మండలం నవాబుపేటకు చెందిన బూడిద మేఘన మాట్లాడుతూ వారానికి రెండుసార్లు డయాలసిస్ చేయించు కుంటున్నట్లు తెలిపారు. అనంతరం భోజన సదుపాయాలపై కలెక్టర్ రోగులను అడిగి తెలుసు కున్నారు . భోజనం సకాలంలో పెడుతున్నట్లు తెలియచేయగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్లతో మాట్లాడుతూ వైద్యులు అందుబాటులో ఉండాలని అలాగే నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల పర్యవేక్షకులు గోపాలరావు ఆర్.ఎం.ఓ. లక్ష్మీనారాయణ, డాక్టర్లు అనురాధ శంకర్, పద్మ ప్రభ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య విద్య కళాశాలల్లో

# వసతులు సౌకర్యాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక

### రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

### కాకతీయ మెడికల్ కళాశాల, పిఎంఎస్ఎస్ వై, జిఎంహెచ్, ప్రభుత్వ ఛాతి, క్షయ, ఎంజీఎం, సీకేఎం ఆసుపత్రులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన డాక్టర్ సంగీత సత్యనారాయణ

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద లతో కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, హనుమకొండ వరంగల్ జిల్లాల్లోని అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్లతో ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా కాకతీయ మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై సమీక్షించారు. కేఎంసిలోని హెమటాలజి విభాగాన్ని, వైద్య విద్యార్థినుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని గురించిన



వివరాలను ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డిని కమిషనర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం కేఎంసి లో ఉన్న ప్రధానమంత్రి స్వస్త్య సురక్ష యోజన ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లాల కలెక్టర్లు, వైద్యాధికారులతో కలిసి



కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్ ల ను కమిషనర్ సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసు కున్నారు. కాకతీయ మెడికల్ కళాశాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు, సౌకర్యాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. వరంగల్ ఎంజీఎం, సికేఎం ఆస్పత్రుల్లోని ఓపి విభాగాలను సందర్శించి ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని, ఓపి నమోదు కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎం ఆసుపత్రిలోని ఈ ఔషధీ కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. అదేవిధంగా ఎంజీఎం ఆసుపత్రిలో ఓపి సేవల విభాగంలో అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంజీఎం, సీకేఎం ఆస్పత్రుల్లోని నియోనాటల్ వార్డులను సందర్శించి అక్కడున్న సౌకర్యాలను కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా



హనుమకొండ వరంగల్ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, కేఎంసి ఏడి రమేష్, ప్రసాద్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరి, సికేఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సునీత, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్గనైజ్డ్ క్రైమ్స్ పై దృష్టి పెట్టండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య: ఆర్గనైజ్డ్ క్రైమ్స్ కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితి వదలొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ టాస్క్ ఫోర్స్ పోలీసులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం టాస్క్ ఫోర్స్ కార్యాలయాన్ని తొలి సారిగా సందర్శించారు. టాస్క్ ఫోర్స్ కార్యాలయమునకు చేరుకున్న సీపీకి టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ మొదటగా టాస్క్ ఫోర్స్ కార్యాలయం పరిసరాలను పరిశీలించిన అనంతరం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను



అడిగి తెలుసు కోవడంతో పాటు టాస్క్ ఫోర్స్ అధికారులు ఎలాంటి విధులు నిర్వహిస్తున్నారు, ఇప్పటికి వరకు ఎలాంటి నేరగాళ్ళ పట్టుకున్నారు మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చట్టావ్యతిరేక చర్యలకు పాల్పడే వ్యక్తుల సమాచారం కోసం బలమైన ఇన్ఫార్మర్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించాలన్నారు. టాస్క్ ఫోర్స్ లో క్వాలిటీ వర్క్ కావాలని, నేరానికి సంబందించి మూలలకు వెళ్లి నేరస్తులను పట్టుకోవాలని, తప్పుడు చర్యలకు పాల్పడితే టాస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టుబడుతామని నేరస్థులకు భయం కలిగిస్తూనే ప్రజలకు టాస్క్ ఫోర్స్ పోలీసులపై నమ్మకం, గౌరవాన్ని పెంపొందించాలని తెలిపారు. అలాగే టాస్క్ ఫోర్స్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని అలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.





# మున్సిపల్ అభివృద్ధి పనులను వేగవంతం చేసి నివేదికలను అందజేయాలి

### జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ అర్బన్, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య:మున్సిపల్ అభివృద్ధి పనులను వేగవంతం చేసి నివేదికలను అందజేయాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తో కలిసి టౌన్ ప్లానింగ్, ఎల్ఆర్ఎస్, రెవెన్యూ, శానిటేషన్ , ఇంజనీరింగ్ పనుల అభివృద్ధి ని సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బిల్డింగ్ అనుమతులు వేగవంతంగా జారీ చేయాలని ,నిర్మించిన ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు. శానిటేషన్ సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఇంజనీరింగ్ అధికారులు మున్సిపల్ అభివృద్ధి పనులను వేగవంతం చేసినివేదికలను అందజేయాలన్నారు. రెవిన్యూ శాఖ అధికారులు మ్యుటేషన్ లు పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. సమీక్ష సమావేశంలో ఇంజనీరింగ్ డి.ఈ.రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారిణి ప్రశాంతి, శానిటరి ఇన్స్పెక్టర్ గోపయ్య , ఆర్వోలు బాబు, శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ని కలిసిన కేంద్ర బృంద సభ్యులు

### భూగర్భ జల సంరక్షణ తీరు బాగుందని సంతృప్తి వ్యక్తం చేసిన బృందం



జనగామ అర్బన్, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య: జల శక్తి అభియాన్ కింద నేషనల్ వాటర్ అవార్డు లో భాగం గా క్షేత్ర స్థాయి పరిశీలనకై వచ్చిన కేంద్ర బృందం పర్యటన శుక్రవారం ముగియడంతో బృంద సభ్యులు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భజల సంరక్షణకై చేపట్టిన చర్యలు,గ్రామాల లో పారి శుద్ధ నిర్వహణ తీరు బాగుందన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధి కూడా భూ గర్భ జలాల సంరక్షణ కి చాలా ఉపయోగ పడుతుందన్నారు. అనంతరం మన జిల్లా మన నీరు లో భాగం గా తక్కువ ఖర్చు తో కలెక్టరెట్ లో నిర్మించిన ఇంకుడు గుంత ని కేంద్ర బృందం సభ్యులు పరిశీలించి చాలా మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. కాగా ఈ మూడు రోజుల పర్యటన లో భాగం గా కేంద్ర బృంద సభ్యులు అశ్వారావు పల్లి ఆర్ఎస్ రిజర్వాయర్, మీదిగొండ చెక్ డాం, వెల్ది లో బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్,చాగల్లు లో ఆయిల్ ఫామ్ సాగు , నెల్లుట్ల లో ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు , కమ్యూనిటీ ప్లాంటేషన్ నర్సరీ, రఘునాథ్ పల్లిలో ఫీజో ఎలక్ట్రిక్ మీటర్ పాలకుర్తిలో ఫామ్ పాండ్స్ , వాటర్ ట్యాంకు, పైప్ లైన్ నిర్మణాలు, కంపోస్ట్ షెడ్లు, జనగాం లోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు మొదలగునవి పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డి ఆర్ డి ఓ వసంత తదితరులు పాల్గొన్నారు

## ప్రజల కోసం నిష్పక్షపాతంగా పనిచేస్తా

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎదల్ల యాదవ రెడ్డి



నెల్లికుదురు జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని పార్వతమ్మ గూడెం గ్రామానికి చెందినఎదల్ల కోమ్మాల్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు సేవ చేస్తూడీసీసీజిల్లా ప్ర. దాన కార్యదర్శిగా అనేక సేవలందించారు. ఆయన ప్రజలకు చేసే సేవలను చూస్తూతండ్రికి తగ్గ తనయునిగాప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎదల్ల యాదవ రెడ్డి జీవిస్తున్నారు.ప్రజల మనిషిగా ప్రజలతోఉంటూ నిరుపేదలకు సాయం చేసేగొప్ప మనసున్న వ్యక్తి,ఎవరికి ఆపద వచ్చినవెంటనే స్పందించి సాయం చేసేఆయన సేవాగుణం తెలియనివారు లేరు.గతంలో మండల కేంద్రంలో జెడ్పిటిసి గా పోటీ చేసిస్వల్ప మెజారిటీతో వెనుదిరిగినప్పటికీ ప్రజలకు సేవ చేయడానికి విస్మరించలేదు.ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలంటూ ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఎంపీబలరాంనాయక్,ఎమ్మెల్యే మురళి నాయక్ అడుగు జాడల్లో నడుస్తూప్రజలలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూమండలం లో తనదైనముద్రవేసుకున్నారు.ప్రజలకు సేవ చేయాలనే తపనతో మండలంలోని ప్రతి గ్రామంలో అవసరం ఉన్న వారికిఆపన్న హస్తంగామారి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకున్నారు.ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాల నిరాబోయే స్థానిక ఎన్నికలలో జడ్పిటిసిసీటును కైవసం చేసుకునే దిశగా ప్రజలతో మమేకమైపాలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

### ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, పాలకుర్తి శాసన సభ్యులు మామిడాల యశస్విని రెడ్డి



పాలకుర్తి జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కావాల్సిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు శుక్రవారం పాలకుర్తిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శ్రీ శివ పార్వతి మహిళా సంఘంలోని ఇద్దరు సభ్యులు ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను శాసనసభ్యులు యశస్విని రెడ్డితో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కాంటీన్ ద్వారా



మహిళలకు ఆర్థిక ప్రగతి ఏర్పడుతోందన్నారు.మహిళామణుల స్వయం ఉపాధికి ప్రభుత్వం అండగా నిలబడుతూ, స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇస్తోందని.. ఈ రుణాలతో మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించేందుకు...ఇందిరా మహిళా శక్తి పథకం దా ్వరా వివిధ యూనిట్ లకు ఏర్పాటు కి సహకారం అందిస్తుందన్నారు.క్యాంటిన్ లో తయారుచేసే భోజనం నాణ్యత తో పాటు రుచికరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. శాసనసభ్యులు యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మహిళల సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తుందన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగి ఇతర మహిళలకు స్ఫూర్తిగా నిలవాలి అన్నారుఉత్సాహంగా ఉండే మహిళలకు సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్, శాసనసభ్యులు కాంటీన్ లో టిఫిన్ చేసి రుచికరంగా ఉందని తరాల అనిత, తరాల అనిత (ఒకే కుటుంబానికి చెందిన తోడికోడళ్ళు )నిర్వాహకురాళ్ల ను అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వసంత ఇతర సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఇస్తాం



### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్ జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మండల ఎంపీటీసీ క్లస్టర్ కమిటీ, పట్టణ వార్డు క్లస్టర్ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. క్లస్టర్ కమిటీలు పార్టీకి మూలస్థంభాలుగా నిలవాలని ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో పార్టీ పటిష్ఠతను పెంచేలా, యువత, మహిళా శ్రేణులను సమర్థవంతంగా సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు. సమీక్ష, పర్యవేక్షణ, సమన్వయం వంటి అంశాల్లో క్లస్టర్ కమిటీలు ప్రధాన భూమిక పోషించాలన్నారు. అనంత




రం మండలంలోని ఎంపీటీసీ క్లస్టర్ కోఆర్డినేటర్, గ్రామ కోఆర్డినేటర్, పట్టణ వార్డు స్థాయి కోఆర్డినేటర్, పట్టణ నేతలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. , ప్రజల్లో పార్టీ పట్ల ఉన్న స్పందన తదితర అంశాలపై చర్చించారు. తర్వాత పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షుడు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో పీవీ

### కళ తప్పిన వంగర గ్రామం

### నేడు పీవీ 104వ జయంతి

### చివరి దశకు చేరుకున్న పీవీ విజ్ఞాన కేంద్రం పనులు

భీమదేవరపల్లి, జూన్ 27(మేజర్ న్యూస్ సూర్య):అభివృద్ధి లేమి, అప్పుల ఊబిలో కూనరిల్లుతున్న తరుణంలో అన్నీ తానై ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతిబాట పట్టించారు, అప్పటి ప్రధాని పీవీ, నర్సింహారావు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కుగ్రామమైన వంగర నుంచి ఆయన విద్యార్థి దశ నుంచి ప్రధానమంత్రి స్థాయికి ఎదిగారు. పీవీ ప్రధానిగా ఉన్న సమయంలో వంగర వెలుగు వెలిగింది. ఆ సమయంలోనే గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరిగాయి. దివంగత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు 104వ జయంతి నేడు. ఓరుగల్లు బిడ్డగా ఆయన మనందరికీ గర్వకారణం. భీమదేవరపల్లి మండలం వంగరలో 1921 జూన్ 28న పీవీ జన్మించారు. రాష్ట్ర, కేంద్ర మంత్రి పదవులతో పాటు ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిగా పదవులకు వన్నె తెచ్చారు. పీవీ ప్రధానిగా ఉన్న సమయంలో వంగరలో ముమ్మరంగా అభివృద్ధి పనులు చేపట్టారు. పోలీస్ స్టేషన్, పీవీ మోడల్ కాలనీ, రక్షిత తాగునీటి బావి, సీసీ రోడ్ల నిర్మాణం, బాలికల గురుకుల పాఠశాల, 24 గంటలు పనిచేసే ఆస్పత్రి, సబ్ స్టేషన్ మంజూరయ్యాయి. ఓ వైపు దేశం, మరో వైపు కాంగ్రెస్ పార్టీ దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్న తరుణంలో పీవీ ప్రధాని గా ఎన్నికయ్యారు. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న దేశాన్ని తలెత్తుకు నిలబడేలా చేయడంతో పాటు భారత ఖ్యాతిని దేశ విదేశాల్లో ఇనుమడింపజేసిన ఘనత పీవీదే. కాగా 2004 డిసెంబర్ 23 న పీవీ తుది శ్వాస విడిచారు. కాగా పీవీ మరణానంతరం ఆయనను సొంత పార్టీ పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. పీవీ నరసింహారావు ఇంటిని మ్యూజియంగా మారుస్తామని హామీలిచ్చిన గత ప్రభుత్వం నెరవేర్చలేకపోయింది. పీవీ సొంత గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేయకపోవడంతో చివరకు గ్రామస్థులే చందాలు వసూలు చేసుకుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

### నెరవేరని హామీలు..

హనుమకొండ, సిద్దిపేట రహదారిలో వంగర క్రాస్ నుంచి గ్రామంలోకి వెళ్లే దారిలో స్వాగత తోరణాన్ని ఏర్పాటు చేసి, పీవీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు



చేయడంతో పాటు, నాలుగు వరుసల రహదారి నిర్మించి, సెంట్రల్ లైటింగ్ తీర్చిదిద్దేందుకు అప్పటి ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. కానీ నేటికీ పూర్తి కాలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వీటిపై దృష్టి సారించి, వంగరలో అభివృద్ధి పనుల వేగం పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### చివరి దశకు చేరుకున్న పీవీ విజ్ఞాన కేంద్రం పనులు

వంగర గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని రెండేళ్ల కిందటే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.11 కోట్లు మంజూరు చేసి పనులను ప్రారంభించారు. పీవీ విజ్ఞాన వేదిక పార్కు, నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. పీవీ విజ్ఞాన వేదిక లో ప్రవేశద్వారం, ఫుడ్ కోర్ట్, ఫోటో గ్యాలరీ, పీవీ జీవిత విశేషాలకు సంబంధించిన చిత్రాలు ఉండేలా రూపకల్పన చేశారు. దీంతోపాటు ధ్యాన మందిరం, అంపీ థియేటర్, సైన్స్ మ్యూజియం, వాటర్ ఫౌంటెన్, చారిత్రక శిల్పాలు, పార్క్ కు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించారు. పీవీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రారంభించాలని గత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కానీ అప్పటి నాయకులు పట్టించుకోకపోవడంతో పనులు నత్తనడకన కొనసాగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంత్రి పొన్నం ప్రభాకర్ పీవీ విజ్ఞాన కేంద్రం పనులను వేగవంతం చేశారు. దీంతో విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులు చివరిదశకు చేరుకున్నాయి. చిన్నచిన్న మైనర్ రిపేర్లు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయి. త్వరలో దీనిని ప్రారంభించనున్నారు.







# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### అర్హులైన వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ

### సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

### ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

### పాలకుర్తి శాసనసభ్యురాలు యశ్వసిని రెడ్డి



పాలకుర్తి జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, శాసనసభ్యులు యశ్వసినీ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్,కళ్యాణ్ లక్ష్మి చెక్కులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కళ్యాణలక్ష్మి – షాది ముబారక్ పథకం కింద 33 మంది లబ్ధిదారులకు మొత్తం 33,03,828/– విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వైద్య చికిత్స, అత్యవసర అవసరాల నిమిత్తం 49 మంది లబ్ధిదారులకు మొత్తం 17,50,000/– విలువైన చెక్కులను అందజేశారు.లోన్ భీమా ప్రమాద భీమా కింద ఎస్హెచ్జి లోని 17 మంది సభ్యులకు 2లక్షల చొప్పున ఒక్కరికి ప్రమాద భీమా కింద 10 లక్షల రూపాయల చెక్కు ను అందించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడికి పథకాలు పారదర్శకంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. ఇందుకోసం ప్రతి సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేయడం లో క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ ని పక్కాగా చేస్తున్నామన్నారు. నిరుపేదలకు లబ్ధి చేరేలా నిష్కల్మషంగా సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఇల్లు అన్నది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ప్రధానమైన అవసరమని, ఇది కేవలం గృహం కాదు, ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవాన్ని తీసుకొచ్చే ఆశ్రయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి దిశానిర్దేశంలో నిరుపేద కుటుంబాలకు ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మళ్లీ ప్రారంభించిందన్నారు.ఈరోజు మంజూరు అయిన పట్టాల వల్ల





ఎంతోమంది కుటుంబాలకు ఆశా కిరణం కనిపించనుందన్నారు.అలాగే, లబ్ధిదారులు పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇంటి నిర్మాణంలో పారదర్శకత, నాణ్యత కచ్చితంగా పాటించాలన్నారు. ప్రభుత్వ నిధులు నిజంగా అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకుంటు న్నామన్నారు . ప్రతి లబ్ధిదారుడూ తమ హక్కుగా మంజూరైన ఇల్లు నిర్మించుకునే వరకు అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తారు.ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా పని చేస్తున్నామన్నారు.అలాగే, ప్రభుత్వ సహాయం కేవలం ఓ చెక్కు రూపంలో కాకుండా, ఆ కుటుంబాల భవిష్యత్తును సురక్షితంగా మలిచే మార్గంగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం



## రహదారుల భద్రతపై అధికారులు తనిఖీలు నిర్వహించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత పై సమీక్షా సమావేశం



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 27, మేజర్ న్యూ సూర్య: రహదారుల భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్ అండ్ బి, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రతపై రోడ్లు, భవనాలు, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖలు రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల్లో రద్దీ ప్రాంతాలు, ప్రమాదకర ప్రాంతాలు, క్రిటికల్ జంక్షన్స్ లను గుర్తించి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కటాక్షపూర్ వద్ద నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు రేడియం తో కూడిన సైన్ బోర్డులు, బ్లింకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ఆ జాబితాను అందజేయాలన్నారు. ప్రమాదాల నివారణకు మూతలు లేని, నిర్మాణ పనులు జరుగుతున్న చోట్ల, మ్యాన్ హోల్స్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పలువురు అధికారులు సూచించిన అంశాలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవేస్ ఈఈ మనోహర్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం



తాడ్వాయి జూన్ 27మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా కొండపర్తి గ్రామాన్ని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దత్తత తీసుకొని ఆ గ్రామంలో ఆదివాసులు పలు అభివృద్ధి ఫలాలు అందుకోవాలనె సంకల్పంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చెపట్టారు.ఇందులో బాగంగా శుక్రవారం ఈ గ్రామంలో 45 ఇండ్లు,వ్యవసాయానికి 7 బోర్లు,మహిళలకు స్వయం ఉపాధి కొరకు కుట్టు మిషన్లు, మిర్చి, మసాలా,పసుపు,పొడర్ తయారీ మిషన్లు అందించారు.ఈ గ్రామాభివృద్ధి కి కృషి చేస్తున్నందుకు శుక్రవారం గ్రామ ప్రజలు గవర్నర్ ,మంత్రి సీతక్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అరెం లచ్చు పటేల్ , ఇర్ప సీతారాములు,కల్తీ రమేశ్,ఇర్ప రామయ్య గ్రామ ప్రజలు మహిళలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### ములుగు ప్రజల రుణం తీర్చుకుంటాం

### అభివృద్ధి చేయడమే మా లక్ష్యం

### రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 27, (మేజర్ న్యూస్): ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని, అర్హులందరికీ కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండల కేంద్రం నుండి జీవింతరావు పల్లి గ్రామం మీదుగా గణేష్ పల్లి వరకు మూడు కోట్ల యాభై లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్డు విస్తరణ పనులు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచంద్రలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఉద్దేశంతో మొదటి దఫాగా ప్రతి నియోజకవర్గానికి ఐదువేల ఇండ్లను కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని, ములుగు నియోజకవర్గానికి సంబంధిత మంత్రి మరో వెయ్యి ఇండ్లను అదనంగా కేటాయించనున్నారని వివరించారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు.



తాము ఇచ్చిన హామీ మేరకు ములుగును మున్సిపాలిటీగా, మల్లంపల్లి గ్రామాన్ని జేడి మల్లంపల్లిగా మండలంగా ఏర్పాటు చేశామని అన్నారు. తాము అధికారికంగా ఆమోదం పొంది ఇచ్చిన హామీలను చూపిస్తున్నామని అన్నారు. తాను, ఎంపీ బలరాం నాయక్ కలిసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటామని, జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగిందని అన్నారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ తాను గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, నేడు మంత్రి సీతక్కతో కలిసి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు పటిష్ట చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్.27, మేజర్ న్యూస్ (సూర్య):జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో ని వి.సి సమావేశ మందిరంలో స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మ చారీ లతో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని హై రిస్క్, హై డెన్సిటీ ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని, ఫ్లైఓవర్ వద్ద రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని, అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని, జంక్షన్ల కంటే ముందు ఇరు వైపులా అవసరమైన బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థుల కు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిపించాలని అన్నారు.లారీలు, ట్రాక్టర్లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పని సరిగా రేడియం స్టిక్కర్లు ఉండాలని, . ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై విస్తృత ప్రచారం కల్పించాలని, బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ఏరియాలో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని, ఆటో



డ్రైవర్లకు, ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రత, మితిమీరిన వేగం పై అవగాహన కార్యక్రమాలు, అదేవిధంగా వాహనాలకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తీసుకునే విధంగా అవగాహన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ తిరుపతి రావు, ఆర్అండ్బి ఈఈ భీమ్లా, డి.ఈ.ఓ డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, , బి.సి, మైనారిటీ అధికారులు ఎం.నరసింహస్వామి, శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, వెల్ఫేర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటికి పెద్దన్నగా సీఎం రేవంత్ రెడ్డి



## పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు కావాల్సిన చర్యలు సత్వరంగా అధికారులు తీసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, పలు శాఖల జిల్లా అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా డెయిరీ భవన నిర్మాణం, పాల సేకరణ, డెయిరీ ద్వారా పాలు సరఫరా, మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఎమ్మెల్యే, కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ ఏర్పాటుకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులు సమన్వయంతో త్వరగా చర్యలు చేపట్టాలన్నారు. మిల్క్ సెంటర్ల ఏర్పాటు, రవాణా, సొసైటీ ఏర్పాటు, మార్కెటింగ్, చెల్లింపులు, తదితర అంశాలపై ప్రణాళిక రూపొందించాలన్నారు. సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల డీఆర్డీవోలు మేన శ్రీను, కౌసల్య దేవి, సహకార అధికారులు సంజీవ రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వన మహోత్సవానికి సిద్ధం చేయండి

### మేయర్ గుండు సుధారాణి

### ఉద్యానవన విభాగ అధికారులతో సమీక్షించిన మేయర్



వరంగల్ టౌన్, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో నిర్వహించే వనమహోత్సవం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్స్ ఛాంబర్ లో ఉద్యానవనాల విభాగం అధికారులతో వన మహోత్సవంలో మొక్కలను సిద్ధం చేయడంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వచ్చే వనమహోత్సవంలో బల్దియా పరిధిలో 15.50 లక్షల మొక్కలు నాటి లక్ష్యాన్ని సాధించుటకు ఉన్న 12 పలు రకాలైన మొక్కలతో పాటు చామంతి, గులాబీ పండ్ల మొక్కలు,హోం స్టేడ్ మొక్కలను కూడా పెంచేలా చర్యలు తీసుకోవాలని అందుకు కావలసిన టెండర్ ప్రక్రియ త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల కార్యక్రమాల అమలులో భాగంగా నియోజకవర్గాలలో పార్కులను గుర్తించాలన్నారు. బల్దియా పరిధిలోని నియోజకవర్గానికి రెండు ప్రాంతాలలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు గుర్తించాలన్నారు. అదేవిధంగా నాగమయ్య కుంట ప్రాంతాన్ని ఫెన్సింగ్ చేసి వివిధ రకాల మొక్కలతో అలంకారంగా తీర్చిదిద్దాలని తెలిపారు. సమావేశంలో ఉద్యానవన అధికారులు రమేష్ , లక్ష్మారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### హాజరైన పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : పేద బిడ్డలకు పెళ్లి కానుక, అని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు మండలంలో కళ్యాణలక్ష్మి – షాది ముబారక్ చెక్కుల పంపిణీ ఎంపీడీఓ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని కళ్యాణలక్ష్మి – షాది ముబారక్ పథకాల్లో భాగంగా లబ్ధిదారులకు , మొత్తం 72 మంది లబ్ధిదారులకు ₹72,08,352 విలువైన చెక్కులను పంపిణీ చేయడం





జరిగింది.ఈ సందర్భంగా ₹ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలు ప్రభుత్వం అందించడం అభినందనీయమన్నారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్ళిళ్లు ఆర్థిక భారంగా మారకుండా చేయడం కోసం ఈ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. చెక్కులు అందుకుంటున్న ప్రతి కుటుంబం కొత్త ఆశతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు.ఈ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తూ వారి భవిష్యత్తు బాగుండేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. పథకాల అమలులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారదర్శకతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సహాయం చేరేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ తహశీల్దార్, నరసయ్య ఆర్ ఐ, నజీముద్దీన్ రెవిన్యూ సిబ్బంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుంది

### ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

### వారధి అగ్రీమార్ట్ ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నెల్లికుదురు జూన్ 27 మేజర్ న్యూస్(సూర్య) రైతు దేశానికి వెన్నుముక అని రైతు అభివృద్ధి చెందుతూనే దేశం అభివృద్ధి చెందుతుందని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని నరసింహుల గూడెం స్టేజి వద్ద ఆలేరు గ్రామంలో వారధిఅగ్రిమార్ట్ ఎరువుల దుకాణాన్ని ఎమ్మెల్యే మురళి నాయక్ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు





నాణ్యమైన ఎరువులు విత్తనాలు, పురుగుల మందుల ంఅందించాలని , పంటలకుఅనువైనవిఅన్నిదుకాణంలోఅందుబాటులో ఉంచాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులుశ్రీరంగం నాగరాజు,చంద్రశేఖర్,కే మల్లికార్జున్ రెడ్డి,నలమాస శ్రీనివాస్,మండల వ్యవసాయ అధికారి యాస్మిన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,జిల్లాకార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్,ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు జాటోత్ వీరన్ననాయక్ నాయకులు,రైతులుతదితరులు పాల్గొన్నారు.

# ఆర్పి జయంతి లాల్ పై పెట్టిన అక్రమ కేసును తక్షణమే వెనక్కి తీసుకోవాలి




అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులా..?

అప్పుడు అక్రమ కట్టడాలను కూల్చిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్

ఇప్పుడు మున్సిపల్ కమిషనర్ కాగానే కూల్చిన ప్రహరీ గోడను కట్టించడం వెనక ఆంతర్యం ఏమిటో

కమిషన్లకు కక్కుర్తి పడే నాయకుడు కాడు

జయంత్ లాల్ స్వభావం ప్రజలకు తెలుసు

అన్యాయం జరుగుతుందన్న సూర విజయ రాజయ్య కుటుంబానికి అండగా నిలబడితే అక్రమ కేసులు అపనిందాలా..?

మహిళా అధికారితో మర్యాదగా మాట్లాడలేదంటూ, బూతులు తిట్టానంటూ ఆరోపించడం సబబు కాదు

మహిళలను గౌరవించడంలో యావత్ బీజేపీ పార్టీ కార్యకర్తలు అధిక ప్రాధాన్యత

బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు

21 వార్డ్ మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్

పరకాల , జూన్ 27, ఆర్పి జయంతి లాల్ పై పెట్టిన అక్రమ కేసును తక్షణమే వెనక్కి తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బీజేపీ నాయకుడు జయంత్ లాల్ పై పెట్టిన అక్రమకేసు పై భాధితులు సూర విజయ రాజయ్య దంపతులు ఇరువురు సమావేశంలో పాల్గొన్నారు. 21వార్డు మాజీ కౌన్సిలర్ ఆర్ పి జయంత్ లాల్ మాట్లాడుతూ పరకాల పట్టణానికి చెందిన సూర రాజయ్య 10వ వార్డు గత రెండేళ్లు తన ఇంటి స్థలంలో కొంత ఆక్రమణకు గురైందంటూ తన భూమిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారంటు ఆవేదనతో పలు మార్లు మున్సిపల్ అధికారులకు, కలెక్టర్ కి వినతి పత్రాలతో తన గోడు వెళ్ళ బోసుకున్న ఫలితం దక్కక పోవడంతో స్థానిక మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ ని కలవగా దిని పై జరిగిన అన్యాయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిని కలిసి పై విషయం వివరించిన వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులను అక్రమంగా నిర్మించిన గోడను కూల్చి వేయాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చారు తెలిపారు. అప్పటి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుష్మ పోలీస్ ప్రొటెక్షన్ తీసుకొని అక్కడి అక్రమ కట్టడాలను గోడను కూల్చడం జరిగిందన్నారు.గత కొద్దిరోజుల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారి మున్సిపల్ కమిషనర్ గా భాధ్యతలు తీసుకున్న రెండు రోజులకే అక్రమ కట్టడాలకు అను మతులు ఇవ్వడం గమనార్హం. ఇదే అంశం పై మున్సిపల్ కమిషనర్ సుష్మ ను అడుగగా పరకాల ప్రాంతంలో నాలాలపై, కల్వర్టులపై నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను ప్రశ్నించి నందుకు లేనిపోని నిందలు వేస్తూ బీజేపీ పార్టీ ని, పార్టీ ఉనికిని దెబ్బ తీయాలనే దురుద్దేశంతో అక్రమ కేసులు పెట్టి తనని దోషిగా చూపించాలనే కుట్ర పన్నారని మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ అన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ పై అక్రమ కేసులు పెట్టినట్లు తెలిపారు. అనేక సందర్భాలలో కౌన్సిలర్ ను ఇబ్బందులకు గురి



చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. ఎలాంటి అక్రమ కేసులు బనాయించిన ప్రజల తరపున పోరాడటానికి కార్యకర్తలు, నాయకులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. రాజకీయంగా




మాజీ కౌన్సిలర్ ను అనగ దొక్కాలని చూస్తుంటే బిజెపి పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. బీజేపీ నాయకుడిపై పెట్టిన అక్రమ కేసును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో పరకాల మున్సిపాలిటీలో అత్యధిక సీట్లు బిజెపి పార్టీ కైవసం చేసుకొని కాషాయం జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. సమావేశంలో పాల్గొన్న భాధితుడు సూర విజయ రాజయ్య మాట్లాడుతూ నా ఇంటి స్థలం ఆక్రమణకు గురవుతుందని ఆవేదనతో పలు మార్లు అధికారులను సంప్రదించిన ఫలితం ఓలేకపోవడంతో మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ కి నా భాదని తెలుపగా నాకు సహాయం చేయడానికి వచ్చిన వ్యక్తి పై డబ్బులు తీసుకుంటున్నారని అరోపించడం బాధాకరమన్నారు.నాకు జరిగిన అన్యాయన్ని ప్రశ్నించినందుకు అతని పై కేసులు పెట్టడం న్యాయం కాదన్నారు. గతంలో టి పీ ఓ సుష్మను కలవడానికి వెళ్ళినప్పుడు తన ఛాంబర్ లోకి మాకు అనుమతి ఇవ్వలేదని మమ్మల్ని బయిటికి పొమ్మంటుం దని తెలిపినందుకు అట్టి విషయాన్నీ ప్రశ్నించిన కౌన్సిలర్ పై అగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా బూతులు తిట్టాడని అబద్ధపు ఆరోపణలు చేసింది కాకా, ఆవేదనతో మాకు చావు తప్ప వేరే మార్గం లేదని పురుగుల మందు తాగుతామని అన్నందుకు మమ్మల్ని చావుకు ప్రోత్సహించాడని అతనిపై అనేక ఆరోపణలతో అక్రమంగా కేసు పెట్టారని తెలిపారు. అన్యాయం జరుగుతున్న వారికి ఎవరు సహాయం చేసిన ఇలాగే కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతారా అంటూ భాధిత కుటుంబం ప్రశ్నించారు. మాజీ కౌన్సిలర్ పెట్టిన కేసును వాపస్ తీసుకుని మాకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలనీ వారు వేడుకొన్నారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజ భద్రయ్య , మాజీ కౌన్సిలర్స్ కొలనుపాక భద్రయ్య , బెజ్జంకి పూర్ణాచారి , బాసాని సోమరాజు, ఎర్ర రామన్న , మేకల రాజవీరు , కానుగుల గోపినాథ్ , పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి పురుషోత్తొ గుండెబోయిన నర్సయ్య, వెనిశెట్టి శారద, గణేష్ , నరేష్ , మరాఠి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:డాక్టర్ తిరుపతి రెడ్డి

కాటారం, జూన్ 27, మేజర్ సూర్య న్యూస్: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ తిరుపతి రెడ్డి అన్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ మంతెన మౌనిక ఆదేశాల మేరకు శుక్రవారం బొప్పారం సబ్ సెంటర్ పరిధిలో గల మద్రిపల్లి గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. అనంతరం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సీజన్ లో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యాపించే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధులు ప్రబలడానికి దోమలే కారణమని ఆ దోమలు విజృంభించకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ డ్రై డే ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఏ స్వామి, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు,టి సమ్మయ్య, ఏఎన్ఎం సుజాత, గ్రామపంచాయతీ కార్యదర్శి శంకర్, వైద్య సిబ్బంది వెంకన్న, ఆశా కార్యకర్త సరిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



రేగొండ,జూన్ 27,మేజర్ న్యూస్ (సూర్య) : ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రం లో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి సాయిలు గౌడ్ తాటిచెట్లు ఎక్కి కళ్ళు గీసి జీవనోపాధి పొందుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం తాటిచెట్టి ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు జారీ కిందపడ్డాడు. ఈ సంఘటనలో సాయిలు గౌడ్ కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం 108లో పరకాల సివిల్ ఆస్పత్రికి అక్కడి నుండి హనుమకొండలోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది మాటలు తుపాకి రాముడి మాటలు : ఎమ్మెల్యే



## బిఆర్ఎస్ చిల్లర మాటలు మానుకోవాలి

### పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

చెన్నారావుపేట, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య : మాకేం తక్కువ లేదు.. సార్. రేపు పొద్దుగాల నిజం రాజుకు అపాయింట్మెంట్ ఇచ్చిన. మధ్యాహ్నం అమెరికాకు విమానం బుక్ చేసింండ్రు. అటు నుంచి అటే వెళ్లిపోవాలా. రాత్రి అక్కడే డిన్నర్ చేసి, మళ్లీ లండన్ కు బిజినెస్ పని మాట్లాడుకుని వచ్చేస్తా. ఏదో మీరు కనబడ్డారని అడగకపోతే ఏమన్నా అనుకుంటారని కొన్ని డబ్బులు అడుగుతున్నా కానీ.. మాకే మస్తు మాన్యాలు ఉన్నాయి.. అంటూ కడుపుబ్బ నవ్వించే తుపాకి రాముని మాటలు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, చోట మోట చిల్లర నాయకులు మాట్లాడుతున్నారని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఘాటుగా విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని పాకాల మున్నేరు వాగుపై నిర్మించే బ్రిడ్జి పనులను పరిశీలించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవాలని ఉద్దేశంతోనే లేని పథకాలు ప్రవేశపెట్టి నియోజకవర్గ ప్రజలను ఖుని చేశారని మండిపడ్డారు.బీఆర్ఎస్ నాయకులుశాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు కొత్త కొత్త పథకాలు, హామీలు సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తొమ్మిదిన్నర సంవత్సరాల





పరిపాలన కాలంలో లేని పథకాలు ఎన్నికల సమయంలో ఎలా ప్రవేశపెట్టారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలల్లోనే పార్టీలకతీతంగా ఇందిరమ్మ గృహ నిర్మాణాలు, రైతుకు వెన్ను దన్నుగా రైతు భరోసా కల్పించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నీళ్లు, నిధులు, నియామకాలు లేవని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు ఆసరా పింఛన్, పేదలకు డబుల్ బెడ్ రూమ్, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని ద్రోహి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అందించిన ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, 500 కే గ్యాస్, ఉచిత కరెంటు, మహిళలకు రుణాలు తదితర పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,సొసైటీ డైరెక్టర్ కోరే సమ్మయ్య, మండల ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు బండి పద్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, తప్పెట రమేష్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మాజీ ఉప సర్పంచ్ నన్ను మాస కరుణాకర్, భాస్కర్ నాయక్, సీనియర్ నాయకులు ఆకుల మనోహర స్వామి, చెవ్వ వెంకటేశ్వర్లు, వనపర్తి శోభన్ ,ఈర్యనాయక్ , నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## మసీదు కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ అఫ్జల్ పాషా

ఏటూరునాగారం. జూన్ 27.మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం జామా మసీదు నూతన కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ అఫ్జల్ పాషా గెలుపొందారు. శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన అధ్యక్షుడి బరిలో సిరాజ్, అఫ్జల్ పోటీ చేయగా ఓటింగ్ నిర్వహించారు. కాగా మొత్తం 298 మంది ముస్లింలు ఓటింగ్ లో పాల్గొన్నారు. ఇందులో సిరాజ్ (129) రాగా, అఫ్జల్ కు 169 ఓటింగ్ వేశారు. 42 ఓట్ల ఆధిక్యంతో అఫ్జల్ మసీదు కమిటీ





అధ్యక్షుడిగా గెలుపొందారు. అనంతరం ముస్లిం పెద్దలు శాలువాతో సర్కరించి అభినందనలు తెలిపారు. అఫ్జల్ మాట్లాడుతూ.. మసీదు అభివృద్ధికి, ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు తనను అధ్యక్షుడిగా గెలిపించిన ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యా కమిటీ చైర్మన్ మృతి తీరని లోటు

### మండల కార్యదర్శి మంచాల సదయ్య



చెన్నారావుపేట, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య : మండల పరిధిలోని ఉమ్మడి ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన విద్య కమిటీ చైర్మన్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన పొనుగంటి కుమారస్వామి కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య తన అనుచరులతో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా కమిటీ చైర్మన్ మృతి తీరని లోటని మృతుని కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ వార్డ్ సభ్యుడు మంచాల సారయ్య, మాజీ విద్యా కమిటి చైర్మన్ మగ్గిడి సాంబయ్య, పొనుగంటి ప్రభాకర్, పుటికల రాకేష్, అరుకాల భరత్, రూపిక సుమన్, రూపిక ప్రిన్స్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మలను ప్రభుత్వం ఆదుకోవాలి

### సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకునూరి సతీష్ చారి



భూపాలపల్లి రూ రూరల్ జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య: విశ్వకర్మలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఆకునూరి సతీష్ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మా కుల వృత్తులు వేల సంవత్సరాలు పంచదాయ వృత్తులు నిర్వహిస్తున్నామని, సాంకేతిక అభివృధి చెందిన తర్వాత గ్లోబలైజెషన్, కాపిటలైజెషన్,మెకానై జెషన్ పరిణామక్రమంలో వృత్తులకు ఆదరణ తగ్గిపోయి, మా వృత్తులు గ్రామలలో, పట్టణాలలో, నగరాలలో సాగించే పరిస్థిలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నైపుణ్యత కలిగినా పెట్టుబడులు లేనికారణంగా పేదరికంలోకి నెట్టబడ్డామని,ఆధునిక ప్రపంచంలో యంత్రాలద్వారా అనేకరకాలైన పనిముట్లను,నగలను, వస్తువులను భారీగా తయారుచేసే కంపెనీలు వచ్చినతర్వాత మా కులానికి మేముచేసే వృత్తులను కొనసాగించాలంటే పెట్టుబడులు కావాలి అందుకు ప్రభుత్వాలనుండి సరైన సహకారం, ప్రోత్సాహం లభించని కారణంగా ఆత్మత్యలు చేసుకుంటున్నారన్నారు. మా ఆర్థిక, రాజకీయ, వృత్తి, విద్యా, ఉపాధి ఆరోగ్య పరమైన అంశాలను దృష్టిలో పెట్టుకొని సమగ్ర సర్వే ద్వారాకమ్మరం, వడ్రంగం, కంచరం, శిల్పి కాష, ఆవుసుల ,కంసాలి వృత్తులను విశ్వబ్రాహ్మణ ,విశ్వకర్మ కులంగా గుర్తించాలని కోరారు. ఆధునిక కాలంలో ఏకులం వారైనా ఏ వృత్తైనా చేపట్టే స్వేచ్ఛ రాజ్యాంగం ద్వారా లభించిందని ఈ విషయాన్నీ గ్రహించి మాకు సముచిత న్యాయం జరగాలంటే విశ్వబ్రాహ్మణవిశ్వకర్మ కులముగా గుర్తించడమే సరైందన్నారు. ప్రభుత్వం స్పందించి విశ్వబ్రాహ్మ ణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు సమకూర్చాలని కోరారు.

## సిఎస్ రామకృష్ణరావును కలిసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య : హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర డా. బిఆర్ అంబేద్కర్ సచివాలయం నందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కే. రామకృష్ణ రావు -ఏఎస్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.



## కోట గుళ్ళలో ఎంపీడీవో దంపతుల పూజలు



గణపురం రూరల్ జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని గణపురం ఎంపీడీవో ఎల్ ,భాస్కర్, అనసూయ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి, పూజలు నిర్వహించారు. కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

### జర్నలిజం పేరుతో అసభ్యకరంగా న్యూస్ వ్రాసిన జర్నలిస్ట్ ను అరెస్ట్ చెయ్యాలి. మంత్రికి క్షమాపణ చెప్పాలి

**దళిత రత్న డాక్టర్ జాడి రామరాజు నేత**



ఏటూరునాగారం. జూన్ 27.మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం మండల కేంద్రం లో శుక్రవారం రోజున మాజీ ఎంపీపీ డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ నాటి ములుగు ఎమ్మెల్యే నేటి పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖమంత్రి పై అగ్రవర్ణాల పత్రికలు అసభ్యకరంగా ఆదివాసీ బిడ్డ మహిళా మంత్రిగా ఉండడం జిర్ణించుకోలేక మావోయిస్టు పార్టీ హెచ్చరిక చేసిందాని జర్నలిజం పేరుతో ఇష్టం వచ్చినట్టు అసభ్యకరంగా వ్రాసిన జర్నలిస్టు్ను అరెస్ట్ చేసి ఎస్ ఎస్ టి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిదంగా ఆదివాసీ మహిళ మంత్రిగా ఉంటే న్యూస్ అసభ్యకరంగా వ్రాసిన అగ్రవర్ణాల పత్రికలు సాధారణ మహిళలపైనా ఏవిదంగా న్యూస్ వ్రాస్తారో ఇప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలు మేధావులు అర్ధం చేసుకోవాలని అన్నారు. అదేవిదంగా ఆదివాసీ ఆడబిడ్డ గా నిరుపేద కుటుంబం నుండి ఉన్నంత మైన పదవిలో ఉన్నందున కొంత మంది అగ్రవర్ణాల నాయకులు పత్రికలవాళ్ళు ఓర్చుకోలేక పోతున్నారని అని అన్నారు ఇప్పటికైనాక్ ఆదివాసీ దళిత బహుజన వర్గాల నాయకులు ఒక్కసారి ఆలోచించండి పార్టీ లకు అతీతంగా మేధావులు ప్రజాసంఘాల నాయకులు ఆదివాసీ బిడ్డా మహిళ మంత్రిపైన అసభ్యకరంగా వ్రాసిన జర్నలిస్ట్ తప్పు ఒప్పుకొని క్షమాపణ చెప్పకుంటే ఆదివాసీ దళిత బహుజన వర్గాల సత్తా ఏమిటో చూపించ వలసి వస్తదాని ఎంపీపీ దళిత రత్న జాడి రామరాజు నేత అన్నారు. అదేవిదంగా ఆదివాసీ దళితబహుజన వర్గాల మేధావులు కళాకార్లు ఆదివాసీ బిడ్డా మహిళా మంత్రిపై అసభ్యకరంగా వ్రాసిన జర్నలిస్టు పైన ఎస్ ఎస్ టి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకునే విదంగా పార్టీలు వేరైనా ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలం ఒక్కటే అన్నారు అదేవిదంగా పార్టీలకతీతంగా స్పందించాలని దళిత రత్న డా జాడి రామరాజు నేత అన్నారు.

# గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలి



### మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ

చెన్నారావుపేట, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య :గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరం విద్యార్థులు, యువత కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చెరువుకొమ్ము తండ లో నిర్వహించిన గిరిజన విద్యార్థుల సాంస్కృతిక సమ్మేళనాన్ని వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో గిరిజన విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నమన్నారు. గిరిజన సంస్కృతి పై నేటి తరానికి అవగాహన ఉండాలన్నారు. గిరిజన అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎంపీడీవో అన్నారు. తాసిల్దార్ మమ్మద్ దిల్వార్ మాట్లాడుతూ.. గిరిజనులు అంటే అందరికీ ఎంతో గౌరవం కలుగుతుందని, సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో చరిత్రను కలిగి ఉన్నాయని చెప్పారు. గిరిజన సాక్ష్యం వైద్యం, ఆరోగ్యం (ఆయుష్మాన్ భారత్) ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) విద్య సౌకర్యాలు మొదలైన వాటిని సద్వినిచేసుకోవాలన్నారు. రేషన్ కార్డులు : గిరిజన దరఖాస్తులకు మాత్రమే. అన్ని అవసరమైన ధ్రువపత్రాలు, ఆధర్ పునరుద్ధరణ మరియు పిల్లలకు కొత్త ఆధార్ కోసం క్యాంపులు ఈ ప్రత్యేక అవకాశానికి చివరి తేదీ జూలై 15,



2025 వరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీఓ శ్రీధర్ రాజ్, మండల వైద్యాధికారి డాక్టర్ సరోజ, ఏపీవో అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నెక్కొండ, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మెడికల్ స్టాప్ కుండే శివాజీ, ఏఎన్ఎం, ఆశ అంగన్వాడి టీచర్స్, పంచాయతీ సెక్రెటరీ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి



### ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ

భూపాలపల్లి టౌన్ జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య: మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను అరికట్టాలని భారత జాతీయ మహిళా సమాఖ్య( ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావినారాయణరెడ్డి భవన్ లో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నిర్మాణ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొరిమి సుగుణ హాజరై మాట్లాడుతూ.. దేశం, రాష్ట్రంలో జరుగుతున్న మహిళలపై అనేక హత్యాచారాలు దాడులు జరుగుతున్నాయని ఈ ప్రభుత్వాలు వాటిని అరికట్టడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. మహిళలపై జరుగుతున్న అత్యాచార దాడులను అరికట్టేందుకు దేశంలో నూతన చట్టాలు తేవాలని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించి మహిళలు రాజకీయాల్లో రాణించే విధంగా అవకాశాలు కల్పించాలన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పాటున అందించాలని కోరారు. మహిళ హక్కులను సాధించుకోవడంలో మహిళలంతా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సుగుణ పిలుపునిచ్చారు. మహాసభల అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గోలి లావణ్య, పెద్దమామల సంధ్య, క్యాథరాజు అనూష, పల్లెల రజిత, గడ్డం స్వరూప, కటకోళ్ల భారతి, ఇటుకల శ్రీలత, నజియా తదితరులు పాల్గొన్నారు.

## పెంబర్తి గ్రామ కమిటీ నియామకం



జనగామ టౌన్. జూన్ 27(సూర్య):- పెంబర్తి గ్రామంలోని శివాలయం మండపం వద్ద విశ్వహిందూ పరిషత్ జనగామ గ్రామీణ ప్రఖండ సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రఖండ అధ్యక్షులు అయిలా సోమనర్సింహ్మాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ, సహా కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్ పాల్గొని సంఘటితమైన సనాతన హిందూ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలకు దిశానిర్దేశం చేసారు. పెంబర్తి గ్రామంలో విస్తృతంగా హిందూ చైతన్య కార్యక్రమాలు చేపట్టవలసిందిగా సూచిస్తూ పెంబర్తి గ్రామ కమిటీని ప్రకటించారు. విశ్వహిందూ పరిషత్ పెంబర్తి గ్రామ శాఖ అధ్యక్షులుగా నిడిగొండ రాజు, ప్రధాన కార్యదర్శిగా బండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కేశవపట్నం శ్రీమన్నారాయణ, అయిలా భాస్కరాచారి, కోశాధికారిగా బండ మల్లికార్జున్, భజరంగ్ దల్ కన్వీనర్గా సోమిశెట్టి లక్ష్మణ్, సభ్యులుగా చల్లగురుగుల సతీష్, బాలగాని ఆదిత్య, మరియు విహెచ్పి సభ్యులుగా బాలగాని శ్రీనివాస్ , గొలుసుల ఎల్లయ్య, వంశీ, దేవరబోయిన బాలరాజు, బుడిగే శ్రీనివాస్ తదితరులను నియనించారు. ఈ సందర్భంగా సోమనర్సింహ్మాచారి మాట్లాడుతూ జనగామ గ్రామీణ ప్రఖండ లోని ఇరవై గ్రామాలలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దల్ కార్యవర్గాన్ని విస్తరించనున్నట్లుగా తెలిపారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కాదలచినవారు తమకు సూచన తెలియజేయగలరని ఆహ్వానించారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -రూరల్ ఎస్సై దీపిక

### - మహిళా భద్రత, సైబర్ క్రైమ్స్ పై అవగాహన



మహబూబాబాద్ రూరల్, జూన్ 27,మేజర్ న్యూస్ (సూర్య):సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక సూచించారు. మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలమ్మ గూడెం ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినిలకు మహిళల భద్రత మరియు సైబర్ క్రైమ్స్ మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సమాజంలో మహిళల మీద జరుగుతున్న నేరాలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.మొబైల్ ఫోన్లలో వచ్చే వెబ్సైట్ లింక్లపై క్లిక్ చేయవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై జాకీర్, హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ ఈర్య, అశోక్, సొమ్మల్లు మరియు పాఠశాల హెడ్మాస్టర్, హాస్టల్ వార్డెన్ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# భూలక్ష్మికి ఇందిరమ్మ ఇల్లు తో సొంతింటి కల నెరవేరింది





మహబూబాబాద్ టౌన్ జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య) :మహబూబాబాద్ పట్టణంలోని 15 వార్డు సుందరయ్య నగర్ కాలనీ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు ఓర్స్ భూలక్ష్మికి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సొంతింటి కల నెరవేరుతున్నందుకు కుటుంబమంతా ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం శుక్రవారం భూలక్ష్మికి ప్రొసిడింగ్ కాపీలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచంద్రు, విజయలక్ష్మి, బోద రాము, యుగంధర్, దుర్గేష్ తదితరులు ఉన్నారు.

# వరిలో తడి లేదా పొడి పద్ధతిలో విత్తన శుద్ధి చేసుకోవాలి





## మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్

గూడూరు జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య ): ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో తడిలేదా పొడి పద్ధతిలో విత్తనాలు శుద్ధి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు శుక్రవారం రోజున గూడూరు, గాజులగట్ట గ్రామాలలో వరి, మొక్కజొన్న, ప్రత్తి పంట లను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో తడి లేదా పొడి పద్ధతిలో విత్తన శుద్ధి చేసుకోవాలనితడి పద్ధతి లో : లీటరు నీటికి 3 గ్రా. కార్బండిజమ్ కలిపిన నీటిలో కిలో విత్తనాలను 12-24 గంటల పాటు నానబెట్టిన తర్వాత మండెకట్టి వెతుకోవాలని పొడి పద్ధతి: కిలో విత్తనానికి 1 గ్రా. కార్బండిజమ్ కలిపిన విత్తనాలను నేరుగా నారుమడిలో చల్లుకోవచ్చు అని వరి నారుకు మధ్య కాలిక రకాలను జులై 15 వరకు స్వల్పకాలిక రకాలను జులై చివరి వరకు వేసుకోవచ్చని ,వానాకాలంలో మొక్కజొన్నను బోదె సాళ్ల పద్ధతిలో వేసుకోవాలని దీని వల్ల అధిక వర్షాలు కురిసిన సమయంలో, పంట నీటి ముంపుకు గురికాకుండా ఉంటుందని మొక్కజొన్నను జులై 15 వరకు విత్తుకోవచ్చని ప్రత్తి సాగుకు బోదె సాళ్ల పద్ధతిలో రైతులు వారికి అనుకూలమైన బి.టి రకాలను విత్తుకోవాలి. ప్రత్తిని జులై 15 వరకు విత్తుకోవచ్చని యూరియాను మోతాదుకు మించి వాడకూడదని భూసారాన్ని కాపాడుకోవాలని రైతులకు వారు సూచించారు ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ మాలిక్ వ్యవసాయ విస్తరణ అధికారి మధు రైతులు పాల్గొన్నారు.

## వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి

### ...పిఎసిఎస్ డైరెక్టర్ ఉగ్గా దేవేందర్



నెల్లికుదురు జూన్27 మేజర్ న్యూస్(సూర్య) వర్షపు నీరు నిల్వ ఉండడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారని పిఎసిఎస్ డైరెక్టర్ ఉగ్గా దేవేందర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోఎంపీడీవో బాలరాజుకు మునిగలవీడు పిఎసిఎస్ డైరెక్టర్ ఉగ్గా దేవేందర్ వర్షపునీరునిలువసమస్యపై వినతి పత్రాన్ని అందించారు.అనంతరం దేవేందర్ మాట్లాడుతూ గ్రామంలోనిహై స్కూల్ వద్ద నుండి వర్షపు నీరు గ్రామ దారి గుండా వచ్చి పొలాలలో చేరేవని, ఇప్పుడు అక్కడ నిర్మించిన సీసీ రోడ్డు కారణంగా వర్షపునీరునిలిచితీవ్రసమస్యలను తెచ్చి పెట్టిందనిఅన్నారు. గ్రామానికిమంచినీరు వచ్చే గేటు వాళ్ళ వద్ద మురికి నీరు పేరుకుపోయి మంచినీరు కలుషితమవుతున్నాయని అన్నారు.అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు.

## సీజనల్ వ్యాధుల ప్రబలకుండా విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి

### -మండల వైద్యాధికారిని డాక్టర్ కవిత

### - పాఠశాలల్లో వైద్య క్యాంపుల నిర్వహణ







దంతాలపల్లి జూన్ 27( సూర్య న్యూస్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత మేడం గారు స్కూల్స్ విజిట్ క్యాంపులు పెట్టారు, దీనిలో భాగంగా మహాత్మ జ్యోతిరావు పూలే మరియు దంతాలపల్లి కేజీబీవీ స్కూల్ నర్సింలపేట స్కూల్ విజిట్ చేసి ముందస్తు జాగ్రత్తగా సీజనల్ వచ్చే వ్యాధుల గురించి విద్యార్థులకుమరియు ఉపాధ్యాయ బృందానికి అవగాహన కల్పించారు,హెల్త్ క్యాంపు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కువ రోజులు నీటి నిల్వ ఉన్న నీరును ను త్రాగకూడదని, దోమ కాటుకు గురికావద్దని ఒకటి కావాల్సిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు సీజనల్ వ్యాధుల బారినపడకుండా విద్యార్థులు ఉపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలని వివరించారు,ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మరియు వైద్య సిబ్బంది కళావతి సుజాత సూపర్వైజర్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ మండలి సభ్యులుగా సీనియర్ జర్నలిస్టు గూడూరు లెనిన్



జనగామ టౌన్ జూన్ 27(సూర్య):-ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే ) అనుబంధ యూనియన్ అయిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్) జాతీయ మండలి సభ్యుడిగా జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు గూడూరు లెనిన్ ఎన్నికయ్యారు. ఇటీవల జనగామ జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలో జరిగిన ఎన్నికల్లో గూడూరు లెనిన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రజా సమస్యల పై తనదైన శైలిలో స్పందించే గూడూరు లెనిన్ పాలకుర్తి మండల కేంద్రానికి చెందినవాడు. ఉన్నత విద్యావంతుడు,కవి,రచయిత గా బహుభాషా కోవిదుడిగా పేరున్న లెనిన్ పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా, సేవ్ పాలకుర్తి ఫోరం వ్యవస్థాపక కార్యదర్శిగా, హిందీ భాష వికాస సమితి వ్యవస్థాపకుడిగా, సోమనాథ కళా పీఠం, స్టూడెంట్ ఫర్ సేవ, పలు సేవా, స్వచ్ఛంద సంస్థలలో సభ్యులుగా వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. టీడబ్ల్యూజే ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా పదవి చేపట్టడం పట్ల పలువురు జర్నలిస్టులు, మిత్రులు శ్రేయోభిలాషులు లెనిన్ కు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ, తన పై నమ్మకంతో జాతీయ స్థాయి పదవికి ఎన్నుకున్నందుకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందంలకు కృతజ్ఞతలు తెలిపుతూ.. జర్నలిస్టుల సమస్యల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, జాతీయ మండలి సభ్యుడిగా నాపై భాద్యతలు మరింత పెరిగాయని లెనిన్ అన్నారు.అనంతరం లెనిన్ కు నియామక పత్రం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ టిడబ్ల్యుజేఎఫ్ సంస్థ ఐఎఫ్ డబ్ల్యూజే కు అనుబంధ సంస్థగా పనిచేస్తుందని, టిడబ్ల్యుజేఎఫ్ జాతీయ మండలి సభ్యులుగా ఎన్నికైన సభ్యులు ఐఎఫ్ డబ్ల్యూజే లో సభ్యులుగా కొనసాగుతారని తెలిపారు. అలీన ప్రపంచ దేశాలలో అతిపెద్ద జర్నలిస్ట్ సంస్థ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంస్థ అని ఈ సంస్థ 1950 లో న్యూ ఢిల్లీ లో స్థాపించబడిందని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో మీడియా వ్యక్తుల తొలి ట్రేడ్ యూనియన్ సంస్థ గా పేరుగాంచిందని ఆనంద్ తెలిపారు. ఐఎఫ్ డబ్ల్యూజె లో 30 వేల మందికి పైగా ప్రాథమిక, అసోసియేట్ సభ్యులు ఉన్నారని తెలిపారు. వీరు 35 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఎలక్ట్రానిక్ మీడియా, వార్తా సంస్థలలో 17 భాషలకు చెందిన 1,260 జర్నల్స్ కోసం పనిచేస్తున్నారని, ఇతర ఖండాలలో పనిచేస్తున్న విదేశీ భారతీయులు దాని ప్రాథమిక సభ్యులలో ఉన్నారన్నారు. మీడియా ప్రపంచంలో ఐఎఫ్ డబ్ల్యూజె యొక్క సోదర సంస్థలు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ , నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ న్యూస్పేపర్ అండ్ న్యూస్ ఏజెన్సీస్ ఎంప్లాయీస్ ఆర్గనైజేషన్స్ గా పనిచేస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ మండలి సభ్యుడు కుడితాడు బాబురావు, సమితి సభ్యులు గోపాల్, జనగామ జిల్లా అధ్యక్షులు నీల నరేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి, ఉపాధ్యక్షులు జానకీరామ్, మధు కృష్ణ, సభ్యులు భగీర్తి నరేష్, రంజిత్, నరసింగం తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక ఉద్యమ నేత ఆకుల పెంటయ్య స్ఫూర్తితో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



జనగామ టౌన్ జూన్ 27 (సూర్య):-కార్మిక ఉద్యమ నేత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు సిపిఎం నాయకుడు కామ్రేడ్ ఆకుల పెంటయ్య 13 వర్ధంతి సభ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గ్రేన్ మార్కెట్ వద్ద నిర్వహించడం జరిగింది ఈ సభకు జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి ముఖ్య అతిది గా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు జనగామ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ముఖ్యులు జనగామ సిఐటియు షాప్ సైన్ గ్రెన్ మార్కెట్ అమాలి యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కార్మికోద్యమ నేత జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అమరజీవి కామ్రేడ్ ఆకుల పెంటయ్య గారి 13వ వర్ధంతి సిపిఎం జనగామ పట్టణ కమిటీ గ్రేన్ మార్కెట్ అమాలి యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది..... సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆకుల పెంటయ్య కుమారుడు మాజీ కౌన్సిలర్ ఆకుల వేణుగోపాలరావు హమాలి యూనియన్ అధ్యక్షులు గుండెల్లి రాజు వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకిస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడాలని కార్మిక హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ జూలై 9న భారత కార్మిక వర్గం సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. జనగామ జిల్లాలో కూడా కార్మిక వర్గం రైతులు కూలీలు మరియు శ్రామిక ప్రజలందరూ కూడా ఈ సమ్మెలో పెంటయ్య స్ఫూర్తితో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ 11 సంవత్సరాల పాలనలో పేదరికం నిరుద్యోగం పెరిగిందని అన్నారు ముఖ్యంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కార్మిక హక్కులు కాపాడడంలో విఫలమైనారు. నిత్యావసర ధరలు పెంచి ప్రజాస్వామ్యాన్ని హరించి వేస్తూ పాలన చేస్తున్నారు ఈ పాలనకు వ్యతిరేకంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు

ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి సీనియర్ నాయకులు ఎండి దస్తగీర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చందు నాయక్ ఎండి అజారుద్దీన్ సీనియర్ నాయకులు రమావత్ మీర్య నాయక్ బాల్నె వెంకట మల్లయ్య కళ్యాణం లింగం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగొని సుమ కచ్చ గళ్ళ వెంకటేష్ ఎండి మైబెల్లి మాదాసు సుధాకర్ వరలక్ష్మి రజిత పద్మ రేణుక గంగరబోయిన మల్లేష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి నారునుపరిశీలించిన వ్యవసాయ అధికారి
## - వరి నారు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన
## -దంతాలపల్లిఏ.పి వాహిని



దంతాలపల్లి జూన్27 (సూర్య న్యూస్ ) కుమ్మరి కుంట్ల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పి వాహిని వరి నారు మడుల క్షేత్ర సందర్శన చేయడం జరిగింది.కార్యక్రమం లో భాగంగా వ్యవసాయఅధికారి వరి నారుమడులలో ఎరువులు మరియు కలుపు మందుల యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. నారుమడిలో ఎరువులు మరియు కలుపు యాజమాన్యం: నారుమడి తయారీకి 2 వారాల ముందు 2 గుంటల నారుమడికి 2 క్వింటాళ్ళు బాగా మాగిన పశువుల ఎరువును వేసి పొలాన్ని 2-3 సార్లు కలియదున్నాలిఒక ఎకరం నాటుకోవడానికి, రెండు గుంటల్లో అతి సన్న గింజ రకాలైతే 15 కిలోలు, సన్నగింజ రకాలైతే 20 కిలోలు మరియు దొడ్డు గింజ రకాలైతే 25 కిలోలు ఎత్తు మడులపై చల్లుకోవాలి.విత్తనం వత్తుగా చల్లుకున్నట్లైతే నారు పెరుగుదల బలహీనంగా ఉంటుంది.

రెండు గుంటల (200 చ.మీ) నారుమడికి 2 కిలోల నత్రజని (1 కిలో విత్తనం చల్లే ముందు, మరో కిలో విత్తిన 12-14 రోజులకు), 1 కిలో భాస్వరం మరియు 1 కిలో పొటాష్ నిచ్చే ఎరువులను వేసుకోవాలి.మొలక కట్టిన విత్తనాన్ని చల్లి, వారం రోజులు ఆరుతడులు ఇచ్చి, ఆ తర్వాత మొక్క దశలో పలుచగా నీరు ఉంచాలి.జింకు లోప నివారణకు లీటరు నీటికి రెండు గ్రా. జింకు సల్ఫేట్ కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలి.నారుమడిలో ఊద, ఒడిపిలి వంటి గడ్డి జాతి కలుపు నివారణకు విత్తిన 15-20 రోజులకు సైహలోఫాప్-పి-బ్యుటైల్ 1.5 మి.లీ. లేదా అన్ని రకాల కలుపు ఉన్నప్పుడు బిస్పైరి బ్యాక్ సోడియం 0.5 మి.లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి విత్తిన 10 నుండి 12 రోజులకు పిచికారి చేసుకోవాలి.నారు పీకడానికి వారం రోజుల ముందు ఎకరాకు సరిపోయే నారుమడికి 800 గ్రా. కార్బోఫ్యూరాన్ మూడు జి గుళికలు చల్లుకోవాలి.

ఈ కార్యక్రమంలో కుమ్మరి కుంట్ల గ్రామ రైతులు చిల్ల సాలయ్య, ధర్మారపు వెంకన్న, ఇతర రైతులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్ కుమార్ పాల్గొనడం జరిగినది.

## ముత్తయ్య అంతక్రియలలోపాల్గొన్న
## సీపీఎం రాష్ట్ర కార్యదర్శిజాన్ వెస్లీ



నెల్లికుదురు జూన్ 27 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన ఎల్తూరి ముత్తయ్య(95) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొనిశుక్రవారంముత్తయ్య భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శికామ్రేడ్ జాన్ వెస్లీముత్తయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించి, అంతక్రియలలో పాల్గొనివారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూతన పెద్ద కొడుకుఎల్తూరి యాకయ్య ప్రజల కోసం పోరాటాలు నిర్వహించే,కమ్యూనిస్టు పార్టీకి తన కుమారుని అంకితం ఇచ్చినగొప్ప వ్యక్తి ముత్తయ్య అని అన్నారు.ఈ కార్యక్రమంలోసిపిఎం రాష్ట్ర నాయకులుబిక్షమయ్య,కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శితప్పెట్ల స్కైలాబ్ బాబు,సిపిఎం రాష్ట్ర నాయకులుభూపాల్ ,జగదీష్,మహబూబాబాద్ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు గుణగంటి రాజన్న, జిల్లా కమిటీ సభ్యులు పాపారావు,రామ్మూర్తి,బెల్లం అశోక్,మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, బాబు గౌడ్,తోట యాకయ్యతదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా విజయోత్సవ సంబరాలు





## 9 రోజుల్లో 9 వేల కోట్ల నగదు బదిలి
## చరిత్రలోనే అరుదైన రికార్డు
## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడలేదు
## గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1లక్ష రుణమాఫీ చేస్తామని పదేళ్లు కాలయాపన చేసింది
## బీఆర్ఎస్ గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పేదలకు పంచని వైనం
## పేద నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ మాత్రమే
## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు

దేవరుప్పుల జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకం కింద వానాకాలం పంటల సాగు కోసం రైతు భరోసా నగదు బదిలీ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 'రైతు పండుగ' పేరుతో సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు రైతు భరోసా సంబరాలు శుక్రవారం కాంగ్రెస్ దేవరుప్పుల మండల పార్టీ కార్యాలయం ఆవరణలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని, ఇప్పటి వరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని నల్ల శ్రీరాములు అన్నారు. ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికి పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి పదేళ్లు కాలయాపన చేసిందని, గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పేదలకు పంచని వైనం బీఆర్ఎస్ దని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీపడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ పథకాన్ని కూడా ఇలాగే 2024 ఆగస్టు 15 లోగా పూర్తిచేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఎకరానికి 5 వేలు చొప్పున ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 6 వేల చొప్పున సంవత్సరానికి 12 వేలు రైతులకు అందించడం జరిగిందని తెలిపారు. పేద నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ ఎండి గులాం రసూల్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండు కృష్ణ మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న మహిళా అధ్యక్షురాలు భాగాల మాలతి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార రామ్ చంద్రు నాయక్ ఓడపల్లి రవి బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ ఆకుల సోమనర్సయ్య జక్కుల గంగరాజు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య ఓడపల్లి పుల్లయ్య వంగ దశరథ వరికెల రతన్ జీ మాజీ ఎంపిటిసి ఎండి జాకీర్ పులిగిల్ల ఎల్లయ్య దౌపాటి రవి పోతిరెడ్డి లీనారెడ్డి చిలుకూరి చంద్రమౌళి తోటకూరి వెంకన్న పులిపంపుల భాస్కర్ గూగులోత్ రాజేందర్ గుగులోతు నరేందర్ ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ మండల ముఖ్య నాయకులు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు పార్టీ కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ప్లేయర్లకి టీ షర్టు పంపిణీ చేసిన విజయ్, ప్రవీణ్.

జనగామ టౌన్ జూన్ 27(సూర్య):-యువత చెడు మార్గం లో వెళ్లకుండా, డ్రగ్స్ కి దూరంగా ఉండాలని ఉద్దేశంతో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కడారి ప్రవీణ్, 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆరేళ్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గీతా నగర్ లోని యువకులకు క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహించడం జరిగింది. ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్లేయర్లకు ప్రవీణ్, విజయ్ వారి చేతుల మీదగా క్రికెట్ ఆడే ప్లేయర్లకి టీ షర్ట్ లని బహూకరించడం జరిగింది.యువత చెడు మార్గం వెళ్లకుండా క్రీడలు, చదువుల పై వెళ్లేలా ప్రోత్సహిస్తూ మా వంతు సాధ్యమయ్యే వరకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కడారి ప్రవీణ్, ఆరెళ్ళ విజయ్ కుమార్ తెల్పడం జరిగింది.



### గంజాయి పట్టివేత
### నలుగురు యువకులు రిమాండ్ కు తరలింపు
### - దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు



దంతాలపల్లి,జూన్ 27 ( సూర్య న్యూస్): దంతాలపల్లి మండల కేంద్రంలోని పెద్దముప్పారం ఎక్స్ రోడ్డు వద్ద శు క్రవారం స్థానిక ఎస్సై పిల్లల రాజు సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేస్తుండగా ఒక కేజీ రెండు వందల గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఎస్కే ఫరూక్ (18)వెల్లికట్టే గ్రామం తొర్రూరు మండలం, కుక్కల సాయికుమార్ (20) మొరిపిరాల గ్రామం రాయపర్తి మండలం, తాటికాయల సాయికుమార్ (18)మైలారం గ్రామం రాయపర్తి మండలం,ఎస్కె నాజీర్ (20) అంబేద్కర్ నగర్ సూర్యపేట జిల్లా కు చెందిన నలుగురు రెండు ద్విచక్ర వాహనాలపై గంజాయిని తెస్తూ పట్టుబడ్డారని,నలుగురు యువకులను, గంజాయిని,రెండు ద్విచక్ర వాహనాలు,నాలుగు సెల్ఫోన్లను స్వాధీనపరచుకోగా,నిందితులను తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గణేష్ అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## త్రిశూల్ కు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ తిరుపతి రెడ్డి



శాయంపేట, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రానికి చెందిన మామిడి త్రిశూల్ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందగా విషయము తెలుసుకున్న శాయంపేట మండలం మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి శుక్రవారం త్రిశూల్ ఇంటికి చేరుకొని ఆయన పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. త్రిశూల్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మారేపల్లి నందం, గ్రామ అధ్యక్షులు గాజ రాజేందర్, నాయకులు రామ్ శెట్టి లక్ష్మారెడ్డి, మారేపల్లి మోహన్, మేకల వెంకటేశ్వర్లు, సౌల్ల కిష్టయ్య ,దైనంపల్లి కరెంట్ బాబు,రంగు మహేందర్, నర్రా రాజు, కోతాటి రమేష్, దాసి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలు అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అండగా నిలుస్తుంది



### మండలంలో పలు బాధిత కుటుంబాలకు పరామర్శ
### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య):శుక్రవారం దేవరుప్పుల మండలంలో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బొందుగుల కొండయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన గ్రామ మాజీ ఉప సర్పంచ్ కాశబోయిన నాగేష్ తండ్రి యాదయ్య అనారోగ్యం కారణం వల్ల ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని ధైర్యంగా ఉండాలని చెప్పారు. గ్రామానికి చెందిన పెద్ది శ్రీను కూతురు గౌతమి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా గౌతమిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి జాగ్రత్త అని ధైర్యం చెప్పారు. కడవెండి సీనియర్ కార్యకర్త గుమ్మడవెల్లి సోమేష్ భార్య అనారోగ్య కారణం వల్ల హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం కుదుటపడే వరకు ధైర్యంగా ఉండాలని చెప్పారు. కోలుకొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త భాషంపల్లి రమేష్ తల్లి సోమక్క మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ మండలాధ్యక్షులు బస్వ మల్లేశం వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రామ్ సింగ్ నాయక్ ప్రధాన కార్యదర్శి చింత రవి మండలం ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు జోగు సోమనసయ్య ఆలకుంట్ల యాదగిరి జేరిపోతుల సాయిలు మాజీ సర్పంచులు గోపాల్ దాస్ మల్లేష్ శ్రీనివాస్ రెడ్డి రాజన్న నాయక్ నాయకులు కొత్త జలంధర్ రెడ్డి అనంతోజు కృష్ణమూర్తి కారుపోతుల బిక్షపతి మాచర్ల బాబు బోనగిరి యాకస్వామి గండిపెల్లి యాకయ్య భాషపాక అంజయ్య నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు మండల యూత్ అధ్యక్షులు బానోతు నవీన్ నాయక్ తాటిపల్లి మహేష్ కత్తుల సుధాకర్ సులువురు మహేష్ రాజ్ కుమార్ నక్క రమేష్ వంగ అర్జున్ గుండె రమేష్ పార్టీ ముఖ్య నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి



శాయంపేట, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని,వివిధ గ్రామాల నుండి కళాశాలలో చదువుకొనుటకు విద్యార్థులు వస్తున్నందున వారు బస్సు సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని బహుజన సంక్షేమ సంఘం( బిఎస్ఎస్ ) మరియు బహుజన స్టూడెంట్ యూనియన్ ( బిఎస్ యు ) సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శు క్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, కళాశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గంట సత్యనారాయణరావు కోరారు. కళాశాలకు వచ్చి విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని, వివిధ గ్రామాల నుండి చదువుకొనుటకు కళాశాలకు రావాలంటే బస్సు సౌకర్యం లేక కళాశాలకు రాలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. బస్సు సౌకర్యం కల్పించినట్లయితే మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు అధిక సంఖ్యలో కళాశాలలో విద్యాని అభ్యసించేందుకు అవకాశం ఉందని తెలిపారు. కళాశాలలో నైపుణ్యం కలిగిన లెక్చరర్స్ ఉన్నప్పటికీ, సౌకర్యాలు కల్పించినప్పటికీ బస్సు సౌకర్యం లేక విద్యార్థులు కళాశాలకు రాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు రవాణా శాఖ వారు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చొరవ తీసుకొని బస్సు సౌకర్యం కల్పించాలని తెలిపారు. కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కూడా చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం నాయకులు, బహుజన స్టూడెంట్స్ యూనియన్ సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీ వీల్స్ తో రోడ్లపై ప్రయాణిస్తే చర్యలు తప్పవు ట్రాక్టర్ యజమానులకు హెచ్చరించిన ఎస్సై శ్రీదేవి

తరిగొప్పుల జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య కేజీ వీల్స్ తో రోడ్లపై ప్రయాణిస్తే చర్యలు తప్పవని తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి అన్నారు వారు మాట్లాడుతూ పొలం దున్నేందుకు ట్రాక్టర్ యజమానులు కేజీ వీల్స్ వేసుకొని రోడ్లపై ప్రయాణం చేస్తే మొదటిసారిగా పదివేల రూపాయలు జరిమానా రెండోసారి పట్టుబడితే ఇరవై వేలరూపాయలు జరిమానా మూడోసారి పట్టుబడితే ట్రాక్టర్ సీజ్ చేస్తామని వారు మండల ట్రాక్టర్స్ యజమానులకు హెచ్చరించారు.

## మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ వెబ్ సైట్ ప్రారంభం.... రాష్ట్ర నాయకులతో నారగాని రమేష్ కు సన్మానం.



నడి కూడ జూన్ 27 మేజర్ న్యూస్ సూర్య తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ వెబ్ సైట్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ (టిఎంజిఓ) రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల జీవన్ ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కిరణ్ కుమార్ హాజరయ్యారు. త్వరలో ముఖ్యమంత్రితో రాష్ట్రవ్యాప్తంగా మీసేవ ఆపరేటర్ల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్క ఆపరేటర్ ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర మీ సేవ లావాదేవీలు 20 కోట్లు పూర్తి చేసుకున్నందుకు మీసేవ ఆపరేటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు నారగాని రమేష్ ను ప్రత్యేకంగా సన్మానించారు. తెలంగాణ మీసేవ ఆపరేటర్ అసోసియేషన్ సభ్యత్వాలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నారగోని రమేష్ కోరారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు భూమి పూజకు హాజరైన కాంగ్రెస్ నాయకుడు ఇప్ప శ్రీకాంత్



కాజీపేట జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధి కాజీపేట మండలం లోని 47 వ డివిజన్ రాంనగర్ ప్రాంతానికి చెందిన హనీ మునిస బేగం అనే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు ఇల్లు నిర్మాణానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఇప్ప శ్రీకాంత్ హాజరై కొబ్బరికాయ కొట్టి ఇల్లు నిర్మాణ శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి 47వ డివిజన్ వార్డు అధికారులు శ్రీశైలం, లంకేశ్వర్, 47వ డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్, తమ్ముడి మధు, దొంగల కుమార్ యాదవ్, మాజర్, బండారి రాజేందర్, సిరీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి రవి రాథోడ్...





మహబూబాబాద్, జూన్.27 మేజర్ న్యూస్ (సూర్య)
మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి( ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం) ఎస్టీ బాలుర హాస్టల్ ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి రవి రాథోడ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలందరూ వర్షాకాలంలో జబ్బులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంబాలపల్లి పరిధిలోని జమాండ్లపల్లి ఆరోగ్య ఆయుష్మాన్ మందిర్ ( సబ్ సెంటర్)ని ఆకస్మికంగా సందర్శించి మాట్లాడుతూ వైద్యసేవల నాణ్యత, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అందిస్తున్న ఆరోగ్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సమయానికి మెరుగైన ఆరోగ్యసేవలు అందించేందుకు ప్రతి ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది తమ బాధ్యతగా పనిచేయాలన్నారు. రోగనిర్ధారణ, వైద్యం, మాతా శిశు సంరక్షణ సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఆయా కేంద్రాలలో శుభ్రత, ఔషధాలు సరైన రీతిలో ఉండాలన్న దానిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సాగర్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, ఎం ఎల్ హెచ్ పి చందన , ఆరోగ్య కార్యకర్త కళావతి, ఆశా కార్యకర్తలు, ఎస్టి హాస్టల్ వార్డెన్ సతీష్, యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు..



భీమదేవరపల్లి, జూన్ 27(మేజర్ న్యూస్ సూర్య):ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అనర్హులను ఎంపిక చేస్తున్నారని, అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు బైఠాయించి, ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి సన్నిహితులకే కేటాయిస్తున్నారని ఆరోపించారు. ఎంపిక విధానాన్ని అధికారులకు కాకుండా, ఇందిరమ్మ కమిటీలకు ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పినప్పటికీ స్థానికంగా కాంగ్రెస్ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో వీరేశం కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట్ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, బిజెపి నాయకులు గుండెల్లి సదానందం, దొంగల వేణు, అంబీర్ కవిత, బొజ్జ పూరి పృథ్వీరాజ్, ప్రదీప్ రెడ్డి, ప్రతాప్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం...





## లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వీరన్న... వాకర్స్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో మినీ జిమ్ పరికరాల ఏర్పాటు....

మహబూబాబాద్, జూన్ 27మేజర్ న్యూస్ (సూర్య)ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే నేడున్న పరిస్థితుల్లో మేలైనదని,అందుకోసం ప్రతి ఒక్కరు వాకింగ్, జిమ్ లాంటి శారీరక శ్రమలను నిత్యం తప్పక చేయాలని లయన్స్ క్లబ్ మహబూబాబాద్ అధ్యక్షులు డాక్టర్ భానోత్ వీరన్న అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో వాకర్స్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినీ జిమ్ లో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ వంగ రామన్న,రాజా డ్రెస్సెస్ అధినేత మాలే హేమాచందర్ రావులు బహుకరించిన సైక్లింగ్,వెయిట్ లిఫ్టింగ్ పరికరాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల్లో ఆహారపు అలవాట్లతో పాటు శారీరక శ్రమ చాలా అవసరమని దాని ద్వారానే అనేక రోగాలను నయం చేసుకోవచ్చని తెలిపారు. శారీరక శ్రమకు వాకింగ్ తో పాటు, జిమ్ ఐటమ్స్ కూడా రెగ్యులర్గా చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ప్రతిరోజు ఉదయం వాకింగ్ కు వచ్చే వారి కోసం ఎంతో శ్రమకోర్చి జిమ్ ఐటమ్స్ ను ఏర్పాటు చేసిన దాతలను ఆయనే అభినందించారు. సైక్లింగ్ ను డాక్టర్ వీరన్న, వెయిట్ లిఫ్టింగ్ ఐటమ్ ను మున్సిపల్ అధికారి తండా సత్యనారాయణ, మినీ ప్యారాలాల్ బార్ను మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ కాఫీ క్లబ్ మాలే కాశీనాద్, ఆకుల రాజు, ముల్లంగి మోహన్ రెడ్డి, భువనగిరి గంగాధర్, చిదిరాల శరత్ కుమార్ , కొల్లూరు రవి, ఎర్రబెల్లి దేవేందర్ రావు, నరెడ్ల రమేశ్, శ్రీరాం రమేశ్, ఆల్టెక్ రమేష్ ,ఆరీఫ్,నవాబ్,మల్లం రాములు, మోహన్ రావు, లింగయ్య, చీకటి చంద్రయ్య, మొగిలి ప్రసాద్ రెడ్డి , ఆర్.యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ సప్లమెంటరీ లో 95శాతం ఉత్తీర్ణత...

మహబూబాబాద్ జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య)ఎస్ ఎస్ సి అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా 94.74% ఉత్తీర్ణత సాధించిందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి తెలిపారు.

శుక్రవారం ఎస్ ఎస్ సి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జూన్ 03 తేదీ నుండి 13 వ తేదీ వరకు జరిగిన ఎస్ ఎస్ సి సప్లమెంటరీ పరీక్షలలో జిల్లాలో ఒక సెంటర్లో 57 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 54 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. ఉత్తీర్ణత శాతం 94.74% నమోదయినదని తెలిపారు. రికౌంటింగ్ చేయాలనుకున్నవారు 500 రూపాయలు ఎస్బిఐ లో ఛాలాన్ కట్టి, ప్రధానోపాధ్యాయుని సంతకంతో 07 జులై 2025 లోపల డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డి జి ఈ హైదరాబాదుకు పంపించాలనీ తెలిపారు. రి వెరిఫికేషన్ చేయదలచుకున్న వారు హెడ్మాస్టర్ ద్వారా స్కూల్ లాగిన్ ద్వారా ఆన్లైన్లో www.bse.telangana.gov.in 1000 రూపాయలు చాలాన్ ఎస్బిఐలో చెల్లించి విద్యాశాఖ కార్యాలయంలో ఎగ్జామినేషన్ సెక్షన్లో 07 జూలై 2025 తేదీ లోపల అందజేయాలని కోరారు. వివరాలకు ఏసీజీఈ మందుల శ్రీరాములు 9849761012 చరవాణి ద్వారా సంప్రదించాలన్నారు.

## రోడ్డు విస్తరణ బాధితుల ఉద్యమ కార్యాచరణ సిద్ధం... నేడు వినతి పత్రాలు అందజేత... సోమవారం ర్యాలీ... మంగళవారం దుకాణాల బంద్... జూలై నెల 7 నుండి నిరాహార దీక్షలు ..





కేసముద్రం, జూన్ 27 :కేసముద్రం మునిసిపల్ కేంద్రానికి చెందిన పలువురు రోడ్డు విస్తరణ బాధితులు ఉద్యమానికి సిద్ధమయ్యారు.రోడ్డు విస్తరణతో నష్టపోనున్న బాధితులు శుక్రవారం సాయంత్రం స్థానిక పూలే సెంటర్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, బిజెపి జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్ తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ..కేసముద్రంలో 60 ఫీట్ల రోడ్డు సరిపో తుందని కొద్ది రోజులుగా తాము ఆందోళన నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ ఆందోళనలు విజ్ఞప్తులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా సంబంధిత రోడ్డు కాంట్రాక్టర్ తో 80 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిం దని తెలిపారు. ప్రజల అభిప్రాయాన్ని పరిగణ లోకి తీసుకోకుండా బలవంతంగా 80 ఫీట్ల రోడ్డును నిర్మించడం తగదని అన్నారు. రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో ఈ రోడ్డు వెడల్పు కార్యక్రమం ప్రభావితం చూపుతుంద ని అన్నారు. 80 ఫీట్ల రోడ్డుతో కేసముద్రంలోని ఉప్పరపల్లి రోడ్డు,మార్కెట్ రోడ్డు, కేసముద్రం విలేజ్ ప్రాంతాల్లో సుమారు 600 కుటుంబాలు వీధిన పడనున్నాయని తెలిపారు. రోడ్డు వెడల్పులో అనేకమంది తమ దుకాణాలు,ఇండ్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 80 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం వల్ల తాము ఉపాధిని కోల్పోవడం కాక, నిరాశ్రయులు అవుతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందజేస్తామని, సోమవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీని నిర్వహిస్తున్నామని, మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో దుకాణాలన్నీ బంద్ ను పాటిస్తున్నాయని, జూలై 7వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలను చేపడుతున్నామని తెలిపారు.ఏది ఏమైనా 60 ఫీట్ల రోడ్డును నిర్మించాలని, తాము అభివృద్ధికి అడ్డుకామని, తమ బాధను అర్థం చేసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలి..



హౌసింగ్ ఏఈ అభినయ్ గౌడ్.

కేసముద్రం ,జూన్ 27: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని హౌసింగ్ ఏఈ బొమ్మగాని అభినయ్ గౌడ్ అన్నారు. శుక్రవారం పెనుగొండ గ్రామంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధి దారులకు మంజూరి పత్రాలు వచ్చినటువంటి వారు మాత్రమే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభిం చాలని, ప్లానింగ్ ముగ్గు పోసిన అనంతరం గ్రామంలోని కార్యదర్శి ద్వారా ఫోటోను యాప్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 400 ఫీట్ల నుండి 600 ఫీట్ల లోపు మాత్రమే ఇంటి నిర్మాణం చేపట్టాలని, ఇంటి నిర్మాణ లబ్ధి దారులకు ఉచిత ఇసుక కూపన్లు మంజూరు చేయబడతాయని, ఎటువంటి రుసుములు లేకుండా పూర్తిగా ఉచితంగా 8 ట్రాక్టర్లు అందజేయడం జరుగు తుందన్నారు.150 బస్తాల సిమెంటు, 8 క్వింటాల స్టీల్ (సలాక), 20 ఎంఎం కంకర నాలుగు ట్రాక్టర్లు, 40 ఎంఎం కంకర రెండు ట్రాక్టర్లు, బేసుమెంటు రాయి మూడు ట్రాక్టర్లు , సిమెంట్ ఇటుకలు 2,150 లతో నిర్మాణం చేయాలని తప్పనిసరిగా గృహ నిర్మాణంలో టాయిలెట్ నిర్మాణం చేపట్టాలని, మేస్త్రీలు గోడ కొలతల ప్రకారం చదరపు అడుగుకి 300 చొప్పున మాత్రమే తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలు ప్రకారమే నిర్మాణ పనులు చేపట్టాలని హౌసింగ్ ఏఈ అభినయ్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య



పాలకుర్తి జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య ముందుకు సాగుతున్నారు.మండల కేంద్రంలోని ఎస్.సి కాలనీకి చెందిన ఎడవెల్లి (గంపల) సోంమల్లయ్య అనారోగ్యంతో ఈ నెల 18 వ తేదీన మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య శుక్రవారం పాలకుర్తి లోని మృతుడి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి భార్య ఎల్లమ్మ , కుమారుడు కుమార స్వామి, మనవడు కమల్ హాసన్, కూతుళ్ళు , మనవళ్ళు, మనవరాళ్ళు, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, కమ్మగాని నాగయ్య, భైరు భార్గవ్, ఎం.డి సలీం, పన్నీరు వెంకన్న, మామిండ్ల యాకయ్య, గుడ్ల వెంకన్న, బొమ్మిశెట్టి ఎల్లేష్, నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ప్రజల హక్కులను కాలరాస్తున్న పాలకులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చెప్పేది ఒకటి చేసేది మరొకటి ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకతవకలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ప్రభుత్వం

### బీజేపీ పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్



పాలకుర్తి జూన్ 27 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలో వేలాది నిరుపేద కుటుంబాలు ఈ శిశిరవర్షాల్లో తడుస్తూ, ఎండల్లో ఎండిపోతూ అతి కనీస వసతి లేక జీవిస్తున్న తీరును చూస్తే ఏ మనిషికైనా మనసు కలత చెందాలి. ఇల్లు అనేది జీవనవసతుల్లో ప్రథమమని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పబ్బా సంతోష్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం నిరంతరం హౌసింగ్ పథకాలను ప్రవేశపెడుతూ రాష్ట్రాలకు నిధులు మంజూరు చేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక పాలకులు వాటిని అర్హుల వద్దకు తీసుకెళ్లడంలో ఘోరంగా విఫలమయ్యారు.ఇది సామాన్య ప్రజల హక్కులపై జరిగిన అప్రతిష్టిత దాడి. ఇది పాలనా విఫలం మాత్రమే కాదు %-%నైతిక మైనస్, న్యాయపరమైన వైఫల్యం కూడా ఇల్లు మంజూరు %-% అనుగ్రహం కాదు, రాజ్యాంగ హక్కు!భారత రాజ్యాంగం ప్రకారం, ప్రతి పౌరుడికి మౌలిక హక్కులలో భాగమైన జీవన హక్కు (రైట్ %శీ% లైఫ్ %-% ఆర్టికల్ 21) కింద, సురక్షిత నివాస వసతి లభించాలి. రాష్ట్రం ఈ హక్కును సక్రమంగా అమలు చేయకపోతే అది చట్ట విరుద్ధం. ప్రజా ధనం ప్రజలకే ఉపయోగపడాలి, ప్రభుత్వ శీఘ్రాచారపు తత్వానికి కాదు!
ఎమ్మెల్యేను %-% ప్రజల తరపున నేరుగా నిలదీస్తున్నాం:1.కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఎక్కడ వినియోగమయ్యాయి? ఎవరి కోసం?2. ఇందిరమ్మ ఇళ్లను మీ అనుచరులకు మాత్రమే కేటాయించడం న్యాయమేనా?3. అర్హతలేని వారిని చేర్చడం %-% అర్హుల పేర్లను తొలగించడం వెనక మీ కుట్ర ఏంటి?4. బలహీన వర్గాలపై ఈ విధమైన వివక్షకు మీరు ఎలాంటి సమాధానం చెప్పగలరని అన్నారు.బీజేపీ డిమాండు %-% ప్రజల హక్కుల కోసం గట్టి పోరాటం ఆర్ టి ఐ చట్టం ద్వారా తక్షణమే మంజూరైన ఇళ్ల పూర్తి సమాచారం బహిర్గతం చేయాలి.అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి వెంటనే ఇల్లు మంజూరు చేయాలి.అర్హుల జాబితాలో అపక్రమంగా మార్పులు చేసిన అధికారులపై చట్టపరంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.అక్రమంగా ప్రయోజనం పొందిన వారి నుంచి ఇంటి హక్కును రద్దు చేసి బెనిఫిట్ రికవరీ చేపట్టాలని అన్నారు.ప్రజాస్వామ్యం కాపాడేది పోరాటమే%-%మౌనం కాదు అని అన్నారు.ప్రతి గుడిసెకు గృహం దక్కే వరకు బీజేపీ వెనుకడుగు వేయదు. హక్కుల కోసం న్యాయపరమైన పోరాటానికి మేము సిద్ధంగా ఉన్నాము. అవసరమైతే హౌసింగ్ ఆఫీస్ ముట్టడి, ధర్నాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, ఆర్ డి ఓ, దృష్టికి నివేదికలు, లీగల్ నోటీసులు, మహాధర్నాలు వంటి కార్యాచరణలకు దిగుతమని ఆయన అన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఆడెపు మహేందర్ మృతికి "టిడబ్ల్యూజెఎఫ్" సంతాపం



హనుమకొండ, జూన్ 27, మేజర్ న్యూస్ సూర్య , మొన్నటికి మొన్న దత్తురెడ్డి అకాలమరణం మరువకముందే మరో సీనియర్ జర్నలిస్టు హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (55) గురువారం గుండె పోటుతో మృతి చెందటం జర్నలిస్టు సమూహాన్ని శోకసంద్రంలో ముంచింది. ఆడెపు మహేందర్ మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్)బొక్క దయాసాగర్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తోపాటు హనుమకొండజిల్లా అధ్యక్షులు టీవీ రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతూ తుదిశ్వాస విడువటం బాధాకరం. ఆడెపు మహేందర్ హన్స్ ఇండియా దిన పత్రికలో గత పది హేను సంవత్సరాలు గా ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ గా కొనసాగుతు జర్నలిస్టు సమూహాతో పాటు ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడిగా ఉన్నారు. ఆయన స్వస్థలం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్. తనదైన శైలిలో అనేక పరిశోధనాత్మక కథనాలు రాశారు. హైదరాబాద్, ఖమ్మం జిల్లాలో జర్నలిస్ట్ గా పని చేశారు. ఆయన మృతికి టిడబ్ల్యూజెఎఫ్ సంతాపం ప్రకటిస్తు, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# వరంగల్ 3 వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం





ఏనమాముల, జూన్ 27 ,మేజర్ న్యూస్ సూర్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు అభయ హస్తం 6 గ్యారంటీల లో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మూడో డివిజన్ లోని పైడిపల్లి ,ఆరెపల్లి, కొత్తపేటలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసే కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఇల్లు మంజూరై నందుకు లబ్ధిదారులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా తాము శిథిలావస్థలో ఉన్న పాత ఇండ్లలో నివసిస్తూ అనేక కష్టాలు అనుభవించామని , కొంతమంది కిరాయిలకు ఉంటూ తమ సంపాదనలో అధిక భాగం కిరాయిలకే పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. తమ సొంత ఇంటి కల నెరవేరుస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుద్ధ పెద్దన్న , 3 డివిజన్ కార్పొరేటర్ జన్ను శోభారాణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్, జన్ను అరుణకర్ , బిజిలి సంపత్ , వరంగల్ మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్ మరియు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి



## ఆత్మకూరు తహశీల్దారు కు మెమోరాండం గ్రామీణ పేదల సంఘం ప్రతినిధుల బృందం డిమాండ్

ఆత్మకూరు జూన్ 27 ,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా సమస్యలపై ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలపై రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ పేదల సంఘం నిర్ణయంలో భాగంగా ప్రతినిధుల బృందం కలసి ఆత్మకూరు తహసిల్దారు కు మేమోరాండం అందజేసే విధానంలో భాగంగా వారు మాట్లాడుతూప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం నర అవుతున్నా ప్రజల సమస్యలు ఏ ఒక్కటి పట్టించుకోకుండా ప్రజల్ని మోసం చేస్తున్నారు. కాబట్టి ఆరు గ్యారెంటీల పేరుతోనే అధికారంలోకి వచ్చి కూడా ఇప్పటివరకు చిన్నచితికాతప్ప సమస్యలను పరిష్కరించకుండా ప్రజల్ని మోసపూరిత వాగ్దానాలతో రైతులను నిరుద్యోగులను మోసం చేస్తూ కాలం వెళ్లబుచ్చుచున్నది .కాబట్టి ఇచ్చినవాగ్దానాలు వెంటనే అమలు చేయాలని గ్రామీణ పేదల సంఘం డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ధరణి పేరుతోనే ప్రజలను మోసం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ కొత్తగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించి పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని , ఎస్సీ ఎస్టీ భూములకు రక్షణ కల్పించాలని ,ఇనాం భూములకు పట్టాలు ఇవ్వాలని వీటన్నిటి పైన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కు మేమోరాండం అందజేస్తూ వివరిం చారు ఇందులో పాల్గొన్నవారు గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పొన్నాల సమ్మయ్య ఓపిడిఆర్ ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మార్క వెంకటయ్య గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మొగిలిచర్ల వీరస్వామి గ్రామీణ పేదల సంఘం భూపాల్ పల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సిరిపెల్లి రాజయ్య గ్రామీణ పేదల సంఘం హన్మకొండ జిల్లా నాయకులు కామ్రేడ్ సంగాల కోటేశ్వర్ పాల్గొన్నారు.